
ఈనాడు వికారాబాద్

శుక్రవారం 5 జనవరి 2018 | 16 పేజీలు

సౌర.. సౌకర్యం!




- ఎస్సీ వసతి గృహాలు, ఎస్టీ గురుకులాల్లో ఏర్పాటుకు చర్యలు
- విద్యార్థులకు తప్పనున్న ఇబ్బందులు

న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్

పునరుద్ధరణీయ ఇంధన వనరులను ఉపయోగించి తరిగిపోతున్న ప్రకృతి వనరులను కాపాడుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బొగ్గు, సహజ వాయువులను వినియోగించే కొద్దీ తరిగిపోతాయి. ఇక 24 గంటల విద్యుత్తు సరఫరా నేపథ్యంలో వినియోగం పెరగనుంది. ఈ నేపథ్యంలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్తు ఉత్పత్తిని చేపడితే కొంత వరకు ఆదా చేయవచ్చని ఆలోచిస్తున్నారు. ప్రతి రోజు రవి కిరణాలను సద్వినియోగం చేసుకుంటే ఫలితం ఉంటుందని భావించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో సౌర వ్యవస్థ ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టింది. ముందుగా జిల్లాలోని ఎస్టీ గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేసి విద్యుత్తు ఆదా చేయాలని సంబంధిత శాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఎస్సీ బాలికల వసతి గృహాల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిధులు మంజూరు అయ్యాయి.

జిల్లాలో ఎస్టీ సంక్షేమ గురుకులాలు ఆరు ఉన్నాయి. అందులో రెండు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో 3,342 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొదటి దశలో బండవెల్కిచర్ల, బొంరాస్‌పేట, రాంపూర్, తాండూరులోని పాఠశాల్లో సౌర పలకలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో అన్నింటిలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. జిల్లాలోని 22 ఎస్సీ వసతి గృహాల్లో 1,705 మంది విద్యార్థులు ఉన్నారు. మొదటి దశలో నాలుగు బాలికల వసతి గృహాల్లో సౌర వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ విధానంలో 5 కిలోవాట్ సామర్థ్యమున్న దానికి **మిగతా 7 లో...**

నిరంతర వెలుగులు



బాలికల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం వారికి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా చేయాలని సంకల్పించింది. సౌర విద్యుత్తు ద్వారా దీనిని అధిగమించాలని చూస్తోంది. ఇక వసతి గృహాలు, గురుకుల పాఠశాల్లో నిరంతరం వెలుగులు పంచనున్నారు. ఎండ, వానాకాలాల్లో కరెంట్ ఉండదన్న బెంగ తప్పనుంది. పాఠశాల్లో విద్యార్థులకు పంకాలు ఏర్పాటు చేయనున్నారు. పరీక్షల సమయంలో చదువులకు ఆటంకం ఉండదు.

గేటు కష్టాలకు చెల్లు!

- వికారాబాద్ రోడ్లపై రెండు వంతెనలు
- మూడు భూగర్భ మార్గాలకు ప్రతిపాదన
- సానుకూలంగా స్పందించిన రైల్వే జీఎం

ఈనాడు డిజిటల్, వికారాబాద్



వికారాబాద్-తాండూరు మార్గంలో రైల్వే గేటు

జిల్లా కేంద్రమైన తర్వాత వికారాబాద్ స్వరూపమే పూర్తిగా మారిపోయింది. జిల్లా పాలనాధికారి సహా, అన్ని ప్రభుత్వ విభాగాల కార్యాలయాలు హైదరాబాద్ నుంచి ఇక్కడికి తరలివచ్చాయి. దీంతో వివిధ అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి నిత్యం వచ్చే వారి తాకిడి పెరిగింది. వికారాబాద్‌కు హైదరాబాద్, తాండూరు, పరిగి, నాగారం, సదాశివపేట రహదారులు ప్రధానమైనవి. వీటిలోని ఏరోడ్డుపై నుంచి వెళ్లాలన్నా రైల్వే పట్టాలు దాటాల్సిందే. ముఖ్యంగా నాపరాతి గనులు, ల్యాటరైట్ నిక్షేపాలు, సిమెంటు కర్మాగారాలు ఉన్న తాండూరు నుంచి వచ్చే భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. రాకంచర్లలో ఐరన్ కంపెనీలు ఏర్పాటు చేయడంతో అక్కడి నుంచి కూడా వాహనాల రాకపోకలు పెరిగాయి. అన్ని మార్గాల్లోనూ రైలు గేట్ల తిప్పలు తప్పడంలేదు.

వికారాబాద్ పురపాలక సంఘం చుట్టూ పాము చుట్టినట్లుగా రైలు పట్టాలు ఉంటాయి. పట్టణంలోకి రావాలన్నా, ఇక్కడి నుంచి బయటి ప్రాంతాలకు వెళ్లాలన్నా రైల్వే గేటు దాటాల్సిందే తప్ప మరో ప్రత్యామ్నాయం మార్గం లేదు. ప్రజలను ఈ సమస్య దశాబ్దాలుగా వెన్నాడుతోంది. వికారాబాద్ ప్రస్తుతం జిల్లా కేంద్రమైంది. రాకపోకలు గణనీయంగా వృద్ధి చెందాయి. ఫలితంగా గేటు పడితే వాహనాలు బారులు తీరుతున్నాయి. విలువైన సమయం వృథా అవుతోంది. సమస్య పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అడుగులు వేస్తున్నారు. ఇవీ వివరాలు..

- ఒక్క హైదరాబాద్ రహదారిపైన మాత్రమే రైలు పట్టాలపై వారధి ఉంది. అదికూడా పురాతనమైనది. ఇరుకుగా, వంకలు తిరిగి ఉంటుంది. నిర్వహణ సరిగ్గా లేదు. రక్షణ గోడలు సరిగ్గా లేవు. నడక దారిని ఊహించలేం. మొత్తంగా చూస్తే దానికి వెంటనే మరమ్మతులు చేయాల్సి ఉంది.
- ఇక జిల్లా కేంద్రంలోని ప్రజలకు వికారాబాద్-తాండూరు రహదారి అత్యంత ప్రధానమైనది. దీనిపై ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ వందలాది ట్రిప్పులు తిరుగుతుంటాయి. పర్యాటకంగా వృద్ధి చెందుతున్న అనంతగిరి దేవాలయం, అడవులు, కోట్‌పల్లి జలాశయం వెళ్లాలన్నా ఇదే ఏకైక మార్గం. మహబూబ్‌నగర్-చించోళి జాతీయ రహదారికి సైతం అనుసంధానం చేస్తుంది. ఇంత ప్రాధాన్యమున్న రోడ్డును ఇన్నాళ్లు పట్టించుకునే నాథుడే కరవయ్యారు.
- పురపాలక సంఘం పరిధిలోని మరో ప్రధాన రహదారి రామయ్యగూడ మీదుగా వెళుతోంది. వికారాబాద్-తాండూరు రోడ్డుపై రాత్రిపూట వాహన రాకపోకల కారణంగా వన్యప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. భారీ వాహనాలు **మిగతా 7 లో...**

జవజీవాలు వచ్చేదెలా!

కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చే క్రమంలో గొల్ల,కురుమలు ఆర్థికంగా స్థిరపడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ జీవాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంది. ఈ పథకం ద్వారా పెంపకందారులకు ప్రయోజనం చేకూరుతోంది. అయితే... యూనిట్ల జారీ విషయంలో జాప్యం జరుగుతుండటంతో లబ్ధిదారులు తమకు గొర్రెలను ఎప్పుడిస్తారా అంటూ ఎదురుచూస్తున్నారు. మరోవైపు మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో ఈలోగా తమకు ప్రయోజనం చేకూరుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో గొర్రెల పంపిణీ తీరుపై 'న్యూస్‌టుడే' కథనం...



- లక్ష్యం చేరని గొర్రెల పంపిణీ
- లబ్ధిదారులకు ఇచ్చింది 3,550 యూనిట్లే
- ఇంకా 6,950 యూనిట్ల సేకరణ భారమే

న్యూస్‌టుడే, కలెక్టరేట్

వికారాబాద్ జిల్లాలో గొల్ల,కురుమలు యాదవుల్లో ఎక్కువ మంది గొర్రెల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధంగా వీటిని పెంచుతూ ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ మాంసం అవసరాలకు సరిపడా జీవాలు లేకపోవటంతో దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి. పెంపకందారుల్లో ఎక్కువ మంది పదిలోపు మాత్రమే పెంచుతుండటమే దీనికి కారణం. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఎక్కువ గొర్రెలు కొనుగోలు చేయలేకపోతున్నారు. సమస్యను గుర్తించిన ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లాలో 311 గొల్లకుర్మ సంఘాలు ఉన్నాయి. వీటిలోని 23 వేల మంది సభ్యుల నుంచి అర్హులకు ఎంపిక చేసేందుకు గ్రామసభలు నిర్వహించారు. మొదటి విడత(2017-18)లో ఎ-జాబితా కింద ఎంపిక చేసిన వారికి 10,500 గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు లక్ష్యం నిర్దేశించారు. ఈ సంవత్సరం మార్చి 31లోగా వీటిని పంపిణీ చేయాల్సి ఉంది. మిగతా వారిని బి-గ్రూపులో చేర్చి వారికి **మిగతా 7 లో...**

రవాణా వ్యవస్థ పటిష్ఠమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రవాణా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరులో లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా లారీ డ్రైవర్లకు విశ్రాంతి గదుల కోసం స్థలాలు కేటాంచి భవనాలు నిర్మిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా తాండూరులో లారీ పార్కింగ్ కోసం 12 ఎకరాల స్థలాన్ని కేటాయించామని, భవనాన్ని కూడా నిర్మించి అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాద రహిత తెలంగాణ కోసం డ్రైవర్లు, వాహనాల యజమానులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, కాలుష్య నివారణకు తాండూరు పట్టణం చుట్టూ రూ.110 కోట్లతో బాహ్యవలయం నిర్మాణానికి భూసేకరణ సైతం పూర్తి చేసినట్లు గుర్తుచేశారు. రైతులకు పరిహారం ఖరారు చేసి త్వరలోనే **మిగతా 7 లో...**

పెంచడం... వదిలేయడం...!

★ నర్సరీల్లోనే మిగిలిపోతున్న మొక్కలు ★ నీరుగారుతున్న హరితహారం

న్యూస్‌టుడే, బొంరాస్‌పేట

జిల్లాలో అటవీ విస్తీర్ణం పెంచడంతోపాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎంతో మక్కువతో హరిత హారం కార్యక్రమం చేపట్టింది. దీనికోసం నిధులు కూడా మంజూరు చేస్తోంది. అయితే కాలం గడిచే కొద్దీ లక్ష్యం నీరుగారిపోతోంది. నిబద్ధతతో నిర్వహించాల్సిన మొక్కల పంపిణీ, పెంపకం ఆదిలోనే వెనక్కుపోతోంది. నర్సరీల్లోనే మొక్కలు పెరుగుతూ, ఎండిపోతూ కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చొరవ చూపడంలేదని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు.

గ్రామానికి 40 వేల మొక్కలు లక్ష్యం

జిల్లాలో మొత్తం 18 మండలాలు, కొడంగల్, పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజక వర్గాలుండగా 367 గ్రామ పంచాయతీలున్నాయి. దాదాపు 9 లక్షల జనాభా ఉంది. అధికశాతం వ్యవసాయంపైనే ఆధారపడ్డారు. వివిధ అవసరాల కోసం అడవులను యథేచ్ఛగా కొట్టేయడంతో జిల్లాలో ఉండాల్సిన కనీస విస్తీర్ణంలోకూడా అడవులు కనిపించడంలేదని పరిశీలనలో తేలింది. దీంతో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటగా పర్యావరణ పరిరక్షణకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. దీన్లో భాగంగా నర్సరీల్లో మొక్కల పెంపకం చేపట్టి ఒక్కో గ్రామంలో 40వేల మొక్కలను నాటించాలనే లక్ష్యంతో అధికారులు కార్యాచరణ మొదలు పెట్టారు. తొలి రోజుల్లో లక్ష్యానికి తగ్గట్లుగా నర్సరీల్లో మొక్కలను పెంచారు. ఆ శ్రద్ధను నాటించటంలో చూపకపోవటంతో ప్రజాధనం వృథాగా పోతోంది.

★ గతేడాది అటవీశాఖ ఆధ్వర్యంలో 70 నర్సరీల్లో 1.15 కోట్లు, ఉపాధి పథకంలో 22 నర్సరీల్లో 28 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు ప్రకటించారు.

★ వర్షాకాలంలో హడావిడిగా వారం రోజుల్లో అనుకూలమున్న నర్సరీలనుంచి మొక్కలు తీసుకెళ్లి నాటుతున్నారు. మిగిలిపోయిన మొక్కలుంటే వదిలేస్తున్నారు.

★ నాలుగైదు నెలలపాటు మొక్కలను పెంచుతున్న అధికారులు నాటేందుకు నిర్లక్ష్యం చూపటంతో నిధులన్నీ నేలపాలవుతున్నాయి.


బురాన్‌పూర్‌లో నర్సరీల్లోనే పెరుగుతున్న మొక్కలు

★ అటవీశాఖ పర్యవేక్షణలో నర్సరీలను ఏర్పాటు చేశారు. గత ఏడాది వర్షాలు సరిపడా కురిసినా నర్సరీలనుంచి కొంతమేరకే మొక్కలనే తీసుకెళ్లి రైతులు పొలాల్లో నాటుకోగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో నాటుకోగా మిగిలిపోయినవాటిని అలాగే వదిలేశారు. వీటి సంరక్షణ, నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మొక్కలు ఎండిపోతూ.. నర్సరీల్లోనే చెట్లుగా పెరుగుతున్నాయి.

★ మండలంలోని బురాన్‌పూర్, బొంరాస్‌పేట, తుంకిమెట్ల, లగచర్ల, కొత్తూరు తదితర గ్రామాల్లోని నర్సరీల్లో ఎండిపోయిన మొక్కలు దర్శనమిస్తున్నాయి. భూమి యజమానులకు, కాపలాదారుకు అద్దెలు ఇవ్వకపోవటంతోపాటుగా నీళ్లు పోసిన కూలీలకు డబ్బులు ఇవ్వటంలేదని పనిచేయటానికి కూలీలు ముందుకు రావటంలేదు. దీంతో మొక్కల సంరక్షణ సరిగ్గా లేక ఎండిపోతున్నాయి. ఇలా మూడేళ్లుగా కొనసాగుతోందని పెరుగుతున్న మొక్కలే సాక్ష్యాలుగా ఉంటున్నాయి.

★ నర్సరీల్లో మొక్కలను పెంచటానికి ప్రభుత్వ నిధులు ఖర్చుచేయగా ఇప్పుడేమో వదిలేయటంతో ఉపయోగమేముందని వాటిని చూసిన ప్రజలు వాపోతున్నారు. ఇలా అటవీశాఖ అధికారులు పెంచిన నర్సరీలు కొడంగల్ నియోజకవర్గంలో నిరుపయోగంగా మారిపోగా ప్రభుత్వ నిధులు వృథా అయ్యాయి.

పొలాల్లో పెంచాలని ప్రోత్సాహం

కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల పరిధిలో అటవీశాఖ ఆధీనంలో వందల ఎకరాల్లో భూములున్నాయి. అందులో మొక్కలను పెంచి అటవీ విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావించి ప్రతిఏడాది మొక్కలను నాటిస్తోంది. అందుకోసమే తక్కువ నీటితో అడవుల్లో పెరిగే మొక్కలను ఎంపిక చేస్తున్నారు. ప్రతినర్సరీలో 80 శాతం అటవీ భూ భాగంలో పెరిగే మొక్కలుండగా 20 శాతం ఫలాలను అందించే మొక్కలను పెంచుతున్నారు. ముఖ్యంగా మేకలు, పశువులు తినకుండా వర్షాధారంగా పెద్దగా పెరిగే గుణమున్న మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నారు. మూడేళ్లుగా అధికారులు అటవీ భూముల్లో మొక్కలను నాటకుండా పొలాల్లో నాటేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారు. పొలాల్లో నాటుకునే టేకు, ఫలసాయం అందించే మొక్కలను రైతులు గత జూన్‌లో తీసుకెళ్లి పొలాల్లో నాటుకున్నారు. అడవుల్లో పెరిగే మొక్కలను పంపిణీ చేయకుండా అటవీశాఖ అధికారులు వదిలేయటంతో ఆ మొక్కలన్నీ చెట్లుగా పెరుగుతున్నాయి. కొన్నిచోట్ల సకాలంలో నీరుపోసే వారు లేక ఎండిపోతున్నాయి. ఈ పరిస్థితి ఇక ముందు కొనసాగకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మొక్కల సంరక్షణకు ప్రోత్సహించాలని ప్రజలు కోరుతున్నారు. నర్సరీల్లో మొక్కల నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాలన్నారు. తద్వారా ప్రజాధనం సద్వినియోగం చేయాలన్నారు.

జిల్లా అధికారులకు వివరించాం

– హరినందన్‌రావు, ఎంపీడీఓ, బొంరాస్‌పేట

రైతులకు ఉపయోగపడే మొక్కలు నర్సరీల్లో లేనందుకే అవి నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. అటవీశాఖ అధికారులు నర్సరీల్లో మొక్కల పెంపకం పర్యవేక్షణ చేస్తుంటారు. నాటే సమయంలో రైతులకు అందించే బాధ్యతలు మాకు ఇస్తుంటారు. అటవీ భూముల్లో నాటే మొక్కలు పెంచుతూ పొలాల్లో నాటుకోమంటే రైతులు ముందుకు రావటంలేదు. మిగిలిపోయిన మొక్కలు అటవీ ప్రాంతంలో నాటకుండా వదిలేస్తున్నారు. మొక్కలు మిగిలిపోతున్న విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేశాం.


ఎండిపోయిన మొక్కలతో బెడ్లు


చెల్లాచెదురుగా సంచులు

రెండు దుకాణాల్లో చోరీ: నగదు అపహరణ

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: గుర్తు తెలియని దొంగలు అర్ధరాత్రి రెండు దుకాణాల్లో చోరీకి పాల్పడి రూ.1.27 లక్షల నగదును దొంగిలించిన సంఘటన నవాబుపేట మండల కేంద్రంలో జరిగింది.. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం వికారాబాద్‌కు చెందిన ఎండీ ఫరీద్ కొంత కాలంగా నవాబుపేట మండల కేంద్రంలో ఎరువులు దుకాణం నడుపుతున్నారు. మరో ప్రాంతానికి చెందిన వేరొకరు హార్డ్‌వేర్ షాపును నడుపుతున్నారు. వీరిద్దరి షాపులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రోడ్డుకు పక్కపక్కనే ఉన్నాయి. ఎరువుల దుకాణం యజమాని నిత్యం వికారాబాద్ నుంచి రాకపోకలు సాగిస్తుండగా, హార్డ్‌వేర్ దుకాణపు యజమాని మండల కేంద్రంలోనే నివాసం ఉంటున్నారు. ఎప్పటిలాగే బుధవారం చీకటి పడిన తర్వాత ఎవరి దుకాణాలను వారు మూసి ఇంటికెళ్లారు. గురువారం ఉదయం హార్డ్‌వేర్ షాపు యజమాని వచ్చి షాపును తెరిచారు. లోపలికి వెళ్లగానే గల్లా పెట్టె విరగ్గొట్టి ఉంది. షాపులో వస్తువులు కింద పడేసి ఉన్నాయి. రెండో ద్వారం తలుపు తెరిచి ఉండడం కనిపించింది. దుండగులు చోరీకి పాల్పడ్డారనే అనుమానంతో బయటకు వచ్చారు. అదే సమయంలో పక్కనే ఉన్న ఎరువుల దుకాణం రెండో ద్వారం తలుపులు కొంతభాగం కాలిపోయి తెరిచి ఉండడాన్ని గమనించి యజమానికి సమాచారం అందించారు. ఆయన వచ్చి పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణంగా పరిశీలించారు. ఎరువుల దుకాణం తలుపులను కాల్చి పలుగుతో ద్వారాన్ని ఊడదీసిన అనవాళ్లు ఉన్నాయి. షాపులోకి వెళ్లి చోరీకి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎరువుల దుకాణం లోపలి నుంచి హార్డ్‌వేర్ షాపులోకి వెళ్లేందుకు దారి ఉంది. రాత్రి సమయంలోనే చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఎరువుల దుకాణంలో నగదు రూ.1.27లక్షలు, హార్డ్‌వేర్ షాపు నుంచి రూ.100 చోరీకి పాల్పడినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఏ షాపులో ఎంత నగదు పోయిందో విచారణలో తేలుతుందని ఎస్సై నగేష్ తెలిపారు.


ఎరువుల దుకాణం తలుపును కాల్చిన దొంగలు

వైద్య సేవలను మరింతగా విస్తరిస్తున్నాం

పూడూరు, న్యూస్‌టుడే: పేదల కోసం తమ సంస్థ ద్వారా మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తెస్తున్నామని శ్రీసాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ ఏఎస్ నారాయణ పేర్కొన్నారు. పూడూరు సమీపంలోని సాయి మందిరం ఆవరణలో గురువారం జరిగిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వారం నేత్రాలు, దంతాలతో పాటు సాధారణ పరీక్షలు నిర్వహిస్తూ గత కొన్నేళ్ల కాలంగా సేవలు అందిస్తున్నామని చెప్పారు. నేత్రాలకు శస్త్ర చికిత్సలు అవసరముంటే ప్రతి వారం ఉచితంగా నగరానికి తీసుకు వెళ్లి తీసుకు వస్తున్నామని చెప్పారు. అనంతరం నిర్ధారణ కోసం మరోసారి వెళ్లవలసి ఉంటుందని ఇప్పుడు స్థానికంగా పరికరాలను అందుబాటులో ఉంచటంతో నగరానికి ఒకసారి మాత్రమే వెళ్లివస్తే సరిపోతుందని సూచించారు. తగిన సదుపాయాలు ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైద్యులు విఠల్ రావు, పార్వతి, నరేందర్ సిబ్బంది గోపాల్, అమృత, లక్ష్మి ఉన్నారు.

దేశభక్తి, నైతిక విలువలు నేర్పండి

పరిగి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు దేశభక్తి, నైతిక విలువలను చిన్నతనం నుంచే నేర్పాలని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు అన్నారు. గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కాల సూచికను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నం.1 ఆవరణలో విడుదల చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు దేశం పట్ల ప్రేమ, ఇతరుల పట్ల దయాగుణం వంటి అలవాట్లను నేర్పాలని కోరారు. అనంతరం మండల ఇంఛార్జి విద్యాధికారి అంజిలయ్య మాట్లాడుతూ నవసమాజ నిర్మాతలుగా మార్చేది ఉపాధ్యాయులేనని భావి భారత పౌరులుగా మార్చడంలో కీలకపాత్ర అని తెలిపారు. తపస్ జిల్లా అధ్యక్షుడు జాక వెంకటేశం మాట్లాడుతూ విద్యారంగ బలపేతానికి సంఘం శక్తివంచన లేకుండా కృషి చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు మహేంద్రబహదూర్, జంగయ్య, చంద్రమౌళి, సంతోష్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, గోపాల్, రమేష్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కాల సూచికను విడుదల చేస్తున్న ప్రహ్లాదరావు

రేషన్ పంపిణీ సక్రమంగా సాగాలి


పాల్గొన్న రేషన్ డీలర్లు


మాట్లాడుతున్న ఇన్‌ఛార్జీ జేసీ సంధ్యారాణి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న రేషన్ సరకులను సక్రమంగా పంపిణీ చేయాలని ఇన్‌ఛార్జి జేసీ సంధ్యారాణి అన్నారు. గురువారం జిల్లా పాలనాధికారి కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నెలా 15 నుంచి 18వ తేదీలోగా ఆర్‌ఓ డీడీలను కట్టాలని సూచించారు. డీడీలు చెల్లించిన రేషన్ డీలర్లకు ప్రతి నెలా 18 నుంచి 30 వరకు గోదాముల నుంచి సరకులను దుకాణాలకు తరలించాలని అన్నారు. ఈ సరకులను రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ ప్రతి నెల 1 నుంచి 15 వరకు సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. డీలర్లు తమ సమస్యలను వివరించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా అధికారిణి పద్మజ, సివిల్ సప్లయ్ మేనేజనర్ ప్రవీణ్ కుమార్, వికారాబాద్, నవాబుపేట, మర్పల్లి మండలాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పొదుపే మంత్రం..

కనిపించదు కష్టం ఏమాత్రం!

• 24 గంటల విద్యుత్తుతో ఎంతో లాభం • ఇష్టారీతిన తోడేస్తే అడుగంటే భూగర్భ జలాలు

న్యూస్‌టుడే, దౌల్తాబాద్, వికారాబాద్ కలెక్టరేట్

జిల్లా రైతులకు తెలంగాణ ప్రభుత్వం కొత్త ఏడాది మహత్తరమైన వరం ప్రసాదించింది. అది... అంతరాయం లేకుండా సాగుకు 24గంటల విద్యుత్తు సరఫరా. నిజంగా రైతులు అడగకుండానే లభించి వరం. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నా లోలోపల కొంత దిగులు చెందుతున్నారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరాతో విద్యుత్ కష్టాలు గట్టెక్కినా నిరంతరంగా బోరు మోటారు నడిస్తే నీరు అవసరానికి మించి భూమి పైకి వచ్చేస్తుంది. తద్వారా భూగర్భ జలాలు అడుగంటి అసలుకే ఎసరు పడి బోరుబావుల పనితీరు ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులుకూడా ప్రత్యేక నివారణ చర్యలు చేపట్టాలని చూస్తున్నారని కొందరు సిబ్బంది తెలిపారు. దీనికి సంబంధించి న్యూస్‌టుడే అందిస్తున్న కథనం.



జాగ్రత్త పడితే ఇలా నిండుగా...

ఇలా చేయాలి

- రైతులు బోరుమోటార్లకు ఆటో స్టార్టర్లు తొలగించి అవసరం ఉన్న సమయాల్లోనే బోరు మోటారును ఉపయోగించాలి.
- రైతులు రాత్రి వేళల్లో బోరు మోటార్లను నిలిపివేయాలి. ఉదయం వేళల్లోనే ఉపయోగించేలా అధికారులు సూచనలు చేయాలి.
- విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ వాడకంపై గ్రామాల్లో రైతులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలి.
- రైతులు బోరు మోటార్లకు ఆటో స్టార్టర్లను వీలైనంత త్వరగా తొలగించే విధంగా అవగాహన కల్పించాలి.
- విద్యుత్ సరఫరాను ఉదయం వేళల్లో అంతరాయం లేకుండా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

సాగునీటి ప్రాజెక్టులు లేవు

• జిల్లాలో 18 మండలాలు, కొడంగల్, తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలుండగా 367 మండలాలున్నాయి. దాదాపు లక్ష ఎకరాల్లో భూమి సాగవుతోంది. సాగునీటి ప్రాజెక్టులు లేవు. దీంతో అందరూ వర్షాధారిత వ్యవసాయమే చేస్తున్నారు. వర్షాలు లేని సమయంలో భూగర్భ జలాలను తోడుకోవాల్సిన అవసర ఉంటుంది కాబట్టి రైతులు బోరుబావులను ఆధారం చేసుకుంటారు. ఇలాంటి పరిస్థితి వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్, కుల్కచర్ల, దోమ మండలాల్లో బాగా ఉంది.

• కొడంగల్ నియోజకవర్గంలో ఎలాంటి సాగు నీటి ప్రాజెక్టులు లేకపోవడంతో రైతులు ప్రధానంగా బోరు బావులపైనే ఆధారపడతారు. అడపాదడపా పడిన వర్షాలతో కొద్ది మొత్తంలో బోరుబావులలో నీటిమట్టం పెరగడంతో రైతులు ఆశగా సాగు చేపడుతున్నారు.



జాగ్రత్త లేకుంటే ఇంతే..

పొంచి ఉంది ప్రమాదం

ఇలాంటి తరుణంలో ఈ ఏడాది ప్రభుత్వం సాగుకు 24 గంటలూ ఉచిత విద్యుత్తు సరఫరా చేయడంతో రైతులు బోరుబావుల వాడకాన్ని అవసరం మేరకు ఉపయోగిస్తేనే సత్ఫలితాలు వస్తాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. కరవు పరిస్థితులు ఏర్పడితే వందల అడుగుల లోతుకు భూగర్భ జలాలు పడిపోతాయి. అలాంటప్పుడు బోరు మోటార్లు విరివిగా వాడితే అవి తొందరగా చెడిపోతాయి.

టెలీ మీటర్ల ఏర్పాటుకు యోచన

ప్రభుత్వం అందిస్తున్న 24 గంటలపాటు విద్యుత్ ఇవ్వడంతో జిల్లాలో రైతులు ఇష్టారీతిన భూగర్భ జలాలను ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భంలో జిల్లాలో నీటి వనరులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం అవసరం. తద్వారానే జిల్లాలో నీటి ఇబ్బందులు తొలగించేందుకు వీలు ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలో నీటి వనరులు ఎలా ఉన్నాయని తెలుసుకునేందుకు ఫిజియో మీటర్లును ఉపయోగిస్తున్నారు. దీంతో ఏ గ్రామంలో నీటి వనరులు ఏ మేరకు ఉన్నాయనే విషయాన్ని తెలుసుకోవడం ఆలస్యం అవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇలాంటి ఇబ్బందులను తొలగించేందుకు నూతన సాంకేతికత పరికరాలను (టెలీ మీటర్లు) ఉపయోగించాలని భావిస్తోంది. తద్వారా జిల్లాలో గంట గంటలకు భూగర్భ జలాల వివరాలను తెలుసుకునే వెసులు బాటు కలుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. త్వరలోనే నేషనల్ హైడ్రాలిక్ ప్రాజెక్టు కింద టెలీ మీటర్స్‌ను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.

• జిల్లాలోని 39 ఫిజీయో మీటర్లకు టెలీ మీటర్లను ఏర్పాటు చేసి వాటికి చిప్‌లను అమర్చనున్నారు. దీంతో ప్రతి ఆరు గంటలకు ఒకసారి, అవసరం అనుకుంటే గంట గంటకూ భూగర్భ జలాల లోతులను కంప్యూటర్స్ ద్వారా తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. దీంతో పాటు సిబ్బంది ఉన్న చోట నుంచి సమాచారం తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది.

ఫిజియో మీటర్లతో నెలకు ఒక్కసారే...

వికారాబాద్ జిల్లాలో భూగర్భ జలాలను తెలుసుకునేందుకు గతంలో అవసరమైన 39 ఫిజియో మీటర్లను ఏర్పాటు చేశారు. కొన్ని మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయంలో ఉండగా, మరికొన్ని చోట్ల తహసీల్దారు కార్యాలయాల్లో వీటిని ఏర్పాటు చేశారు. వీటి ద్వారా నెలకు ఒక్కసారి మాత్రమే నీటి వనరుల వివరాలు తెలుస్తున్నాయి.

వృథా చేయకండి: జిల్లా భూగర్భజల శాఖ అధికారి చంద్రారెడ్డి

ప్రస్తుతం జిల్లాలో భూగర్భ జలాలు అన్ని మండలాల్లో బాగానే ఉన్నాయి. ఎవరూ నీటిని వృథా చేయరాదు. రైతులు 24 గంటల ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి. రైతులు ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. ఆటోస్టార్టర్ల ద్వారానే నీటి వృథా అధికంగా అయ్యే ప్రమాదం ఉంది. అవసరం మేరకు ఉపయోగించుకోవాలి.

ఎపుడైనా వాడుకోవచ్చు..

– సత్యయ్య, రైతు, దౌల్తాబాద్

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందివ్వడంతో విద్యుత్తు సమస్య తీరింది. సాగుకు కరెంటు లేదు అనే భావన లేకుండా ఉంటుంది. రైతులు బోరు మోటార్లను నిరంతరం వాడకుండా ఉదయం మాత్రమే నడిపించి రాత్రి వేళల్లో మోటార్లు బందు చేయాలి.

అంతరాయం కలిగించకండి

– వెంకటప్ప, రైతు, దౌల్తాబాద్

విద్యుత్ 24 గంటలూ ఇవ్వడం బాగున్నా అధికారులు అంతరాయం కలిగించకూడదు. నిరంతరం కరెంటు ఇవ్వడంతో ఇపుడే బోర్లు మాని పోస్తున్నాయి. కరెంటోళ్లు ఆటో స్టార్టర్లు తీయమంటున్నారు. దీని వల్ల ఎంతవరకు లాభం ఉంటుందో వారు తెలియజేయాలి.



పైపులైను వద్ద దుస్థితి...

కలుషితమైనా... కనికరించరా...!

మంచినీరు కలుషితమవుతున్నా అధికారులు ఎవరూ స్పందించడంలేదు. నివారణ చర్యలు తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితి పరిగి పట్టణంలో నెలకొంది. నగరానికి కూతవేటు దూరంలో ఉన్న పరిగి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అలాంటి పట్టణంలో తాగు నీటి, పారిశుద్ధ్య చర్యలు రోజురోజుకూ అడుగంటుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నం.1 సమీపంలో తహసీల్దారు రోడ్డుకు వెళ్తున్న మార్గంలో రోడ్డు సమీపాన పైప్‌లైన్‌కు రంధ్రం పడింది. దీంతో మంచినీరంతా వృథా అవుతోందని స్థానికులు తెలిపారు. నీటి కలుషితంతో వ్యాధులు ప్రబలే ప్రమాదముందని తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.– **న్యూస్‌టుడే, పరిగి**

‘హిందీ’ అభ్యర్థులకూ టీఆర్‌టీలో అవకాశమివ్వాలి

ఖైరతాబాద్: హిందీలో విద్వాన్, విశారద, ప్రవీణ పూర్తిచేసిన వారికీ భాషా పండితులుగా ప్రభుత్వ పోస్టుల్లో అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ కోర్సులు చేసిన వారికి టెట్‌లో అవకాశం కల్పించి ఇప్పుడు ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ)లో అవకాశం కల్పించకపోవడం సరికాదన్నారు. బీసీ సంక్షేమ సంఘం నేత గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ ఐకాస నేత నీల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం లక్డీకాపూల్‌లోని పాఠశాల డైరెక్టరేట్ కార్యాలయం వద్ద హిందీ పండిత అభ్యర్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ భాషా పండితుల విషయంలో కేంద్రం నిబంధనలు ఉన్నాయని ప్రభుత్వం సాకులు చెప్పడాన్ని ఖండిస్తూ నిబంధన 2014లో వచ్చిందని అంతకు ముందు కోర్సు చేసి టెట్ రాసిన వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 25,600 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని 2014లో అసెంబ్లీలో ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుతం 8792 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం విశారద, విద్యావన్, ప్రవీణ చేసి టెట్ రాసిన అందరికీ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున డీఎస్సీ ముట్టడి ఉంటుందని హెచ్చరించారు.

పోలీసు సేవలు ఇక మరింత చేరువ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ



హాజరైన విద్యార్థినులు

వికారాబాద్, న్యూస్‌టుడే: పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికే డీజీపీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్స్ ప్రాజెక్టు (సీపీఓ) ఏర్పాటు చేశామని జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ తెలిపారు. గురువారం స్థానిక పోలీసు కార్యాలయం సమావేశం హాల్‌లో కళాశాలల విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆసక్తి ఉన్న కళాశాల విద్యార్థినులను పోలీసు శాఖ తరపున స్వచ్ఛంద సేవకులుగా విధులు నిర్వహించడానికి ఎంపిక చేస్తామని చెప్పారు. ఎంపికైన స్వచ్ఛంద సేవకులకు శిక్షణ ఇస్తామన్నారు. వారి సొంత గ్రామాల్లో బాల్య వివాహాలను నియంత్రించడం, రైతు ఆత్మహత్యలను నివారించడం, శాంతిభద్రతల పరిరక్షణ, షీ బృందం, బ్లూకోర్ట్స్, 100 డయల్, యోగ, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్ తదితర అంశాలపై మొదట వారికి అవగాహన కల్పిస్తారు. తద్వారా వారు ప్రజలను చైతన్యం చేయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో తొలిసారిగా సీపీఓను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజు, వారానికి, నెలకు ఒకసారైనా పోలీసులు నిర్వహిస్తున్న వివిధ విధుల్లో భాగస్వాములు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పోలీసు అధికారి పరమాల నర్సింలు, డీఎస్పీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరించేలా ప్రభుత్వ పథకాలు

అక్బర్‌బాగ్: ఆరు చుక్కల అంధుల లిపిని కనిపెట్టిని మహోన్నత వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని దివ్యాంగుల సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి జగదీశ్వర్ అన్నారు. బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని గురువారం మలక్‌పేటలోని దివ్యాంగుల సహకార సంస్థ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం విద్య, పింఛన్లు, వసతిగృహాలు, శిక్షణ తరగతులు, రవాణా సౌకర్యాలు, ల్యాప్‌టాప్‌లు, మూడు చక్రాల సైకిళ్లు, మోటారు వాహనాలు, 4జీ స్మార్ట్ ఫోన్‌లు అందిస్తోందన్నారు. దివ్యాంగుల సహకార సంస్థ ఛైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ నిధులతో దేశంలోనే మొట్టమొదటి సారిగా దివ్యాంగులకు జాతీయ ఉద్యానవనం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అలానే దివ్యాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే ఇచ్చే రూ.50వేలను రూ.లక్షకు పెంచినట్లు తెలిపారు. త్వరలో రెండు పడక గదుల ఇళ్లలో కూడా అవకాశం కల్పించనున్నామన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సంచాలకులు శైలజ మాట్లాడుతూ... త్వరలో బ్రెయిలీ ముద్రణాలయంలో నార్వే సాంకేతిక పరిజ్ఞానంతో గంటకు 1900 పేజీలు ముద్రించే యంత్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలమానిని ఆవిష్కరించారు. వివిధ రంగాలలో సేవలందిస్తున్న అంధులను సత్కరించారు. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, బస్‌పాస్‌లు మెట్రో రైలులో చెల్లేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని ఉత్సవాల కమిటీ ఛైర్మన్ పి.నర్సింగ్‌రావు అందజేశారు.

పరిగి

రేపు మంత్రి మహేందర్‌రెడ్డి రాక

పరిగి, న్యూస్‌టుడే: బస్టాండు విస్తరణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు శనివారం పరిగికి రవాణాశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి రానున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ వి.మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: నిరుద్యోగ సమస్యల సాధనకు బీజేవైఎం ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలో ఒకరోజు పాటు రిలే దీక్ష జరిగింది. జిల్లా భాజపా అధ్యక్షులు ప్రహ్లాదరావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. కొత్త రాష్ట్రంలో నిరుద్యోగులందరికీ ఉపాధి అవకాశాలు లభిస్తాయని, మరింత బాగా కుటుంబాలను పోషించుకోవచ్చన్న ఆశలు నెరవేరడం లేదన్నారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన తెరాస ప్రభుత్వం నేటికీ లక్ష్యాన్ని సాధించలేక పోయిందని విమర్శించారు. తద్వారా ఎంతో మంది అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



దీక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

కల్వర్టు లేక ఇక్కట్లు.... పగలే వెలుగులు!



కల్వర్టు నిర్మాణం చేపట్టాల్సిన ప్రదేశం ఇదే..

వాగుకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

చన్‌గోముల్ (పూడూరు): మండల పరిధిలోని మేడికొండ- చన్‌గోముల్ గ్రామాల మధ్య వాగుకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. రెండు గ్రామాలకు రాక పోకలు సాగించాలంటే వర్షాకాలంలో ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇక్కడి నుంచి నిత్యం ఎంతో మంది రాకపోకలు సాగించాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. వాగుకు అవతలివైపు పొలాలు ఉన్న రైతులు కూడా పనుల నిమిత్తం వచ్చి పోతుంటారని చెప్పారు. నిధుల మంజూరు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినా ఇప్పటి వరకు మంజూరు కాలేదని పేర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా లాభం లేకుండా పోతుందని సూచించారు.

గోదాం లేక ఆరుబయటే బస్తాలు

పూడూరు: మండల కేంద్రంలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వద్ద బస్తాలు నిల్వలుగా పేరుకు పోయాయి. ప్రభుత్వం విధించిన సేకరణ గడువు ముగియటంతో రైతుల నుంచి తీసుకున్న గింజలను తూకాలు వేసి చీటీలు ఇచ్చారు. అనంతరం స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో బస్తాలను ఉంచారు. రైతులు, ఇతరుల వద్ద మొక్కజొన్నలు ఉన్నప్పటికీ అధికారుల నుంచి స్పష్టత రాకపోవటంతో అయోమయంలో పడుతున్నారు. ఇక్కడ నిల్వ ఉంచిన బస్తాలు కూడా ఎండకు ఎండుతూ ఉన్నాయి. మంచుకు తడుస్తూ ఉన్నాయి. ఇక్కడ గోదాం లేకపోవటంతో ఇలా వేయాల్సి వస్తుందని సిబ్బంది పేర్కొంటున్నారు.



సొసైటీ ఆవరణలో నిలిచిపోయిన బస్తాలు

సంపు నిర్మాణం పూర్తి చేయండి

పూడూరు: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాల ఆవరణలో చేపట్టిన నీటి సంపు అసంపూర్తిగా మారిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఇక్కడ సుమారు 194 మంది విద్యార్థులు వివిధ తరగతులు చదువుతున్నారు. తగిన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటీవల తగిన నిధులు కేటాయించి పై అంతస్తుల విద్యార్థుల కోసం గదుల నిర్మాణం చేపట్టారు. దీంతో నీటి సదుపాయం కోసం ఆవరణలో నిల్వకోసం సంపు నిర్మాణం ప్రారంభించారు. బేస్‌మెంట్ పూర్తిచేసుకుని పనులు సగానికి వచ్చిందని సూచించారు. గుత్తేదారు మధ్యలోనే వదిలేయటంతో నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు అసంపూర్తిగానే మారిందని వాపోతున్నారు.




పగలే వెలుగుతున్న ఆకాశ దీపాలు

పగటి దీపాలతో పంచాయతీలకు నష్టం

పెద్దఉమ్మెంతాల్ (పూడూరు): మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఆకాశ దీపాలు పగలూ రాత్రీ తేడా లేకుండా వెలుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇలాగైతే గ్రామ పంచాయతీలకు బిల్లులతో భారం కావటంతో పాటు దీపాలు త్వరితగతిన పాడవుతుంటాయని చెప్పారు. ఆన్ ఆఫ్ ఉన్నా చెడిపోవటంతో కొంత కాలంగా విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో వెలుగుతూనే ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

హలో ఈనాడు



పరిగి	:	8008573272
దోమ	:	8008573274
కుల్కచర్ల	:	8008573275
పూడూరు	:	8008573276
కుల్కచర్ల గ్రామీణ	:	7093981580

కుల్కచర్ల గ్రామీణ

సమస్య: బండవెల్కిచర్ల గ్రామంలోని పాంబండ దేవాలయం వద్ద స్వచ్ఛమైన తాగునీరు లభించక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది.

– బాలయ్య, బండవెల్కిచర్ల

సమాధానం: భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయిస్తున్నాం. తాగునీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయి. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.

– బాల్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్

సమస్య: పీరంపల్లి ప్రధాన చౌరస్తాలో వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వాహనాలు మితిమీరిన వేగంతో వెళుతున్నాయి. రోడ్డు దాటాలంటే ఇబ్బందికర పరిస్థితి ఉంది.

– వెంకటయ్య, పీరంపల్లి

సమాధానం: వేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని గతంలో సంబంధిత అధికారులకు తెలియజేశాం. త్వరలోనే చర్యలు చేపడతాం.

– మల్లమ్మ, సర్పంచి

ఉత్తమ అధికారిగా అహ్మద్



అకున్ సబర్వాల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అహ్మద్

పరిగి, న్యూస్‌టుడే: పరిగి ఆబ్కారీ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న షాకీర్ అహ్మద్ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు పొందారు. పరిగి నియోజకవర్గంలో నాటు సారాకు పెట్టింది పేరు. సారా నియంత్రణలో తమదైన పాత్ర పోషించి దాదాపు లేకుండా చేయడంలో అధికారులు చేసిన కృషి ఫలించింది. ఈక్రమంలో ఇక్కడ పనిచేస్తున్న షాకీర్ అహ్మద్ ఎవరు ఫోన్ చేసినా స్పందించడం, దాడులు చేయడంలో కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయన గురువారం ఆబ్కారీ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా నగరంలోని నాంపల్లి ఆబ్కారీ కార్యాలయంలో ప్రశంసా పత్రం పొందారు. ఈసందర్భంగా అభినందనలు అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు.

గొర్రెలను విక్రయిస్తే చర్యలు

మద్దూరు, న్యూస్‌టుడే: గొల్ల కురుమలకు రాయితీపై అందించిన గొర్రెలను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ గంధం దుర్గయ్య తెలిపారు. మండలంలోని కిషాన్‌నగర్‌లో ఆయన గొల్ల కురుమలకు అందించిన గొర్రెలను పరిశీలించి, గొర్రె కాపరులతో మాట్లాడారు. 75శాతం రాయితీతో కొనుగోలు చేసిన గొర్రెలను జాగ్రత్తగా కాపాడుకోవాలని, అవసరమైన మందులను కొనుగోలు చేసి సరఫరా చేస్తామని వివరించారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల శ్రేయస్సుకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి హబీబ్ పేర్కొన్నారు. నెల కిందట నగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి 120 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. అందులో 45 మంది విద్యార్థులకు గురువారం అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థలు మరింతగా పేదలకు, విద్యార్థులకు, ప్రజలకు వైద్య పరంగా సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బీఆర్‌రావు, వినోద్, సీతారాం, రాధాకిషోర్, విద్యాసాగర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య పాల్గొన్నారు.



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ

సేవా భావంతోనే గుర్తింపు

చిట్యాల్ (పరిగి): అన్ని వృత్తుల్లో కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, సేవాభావంతో పనిచేస్తేనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ కె.జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్.శివరాజ్ పదవీ విరమణ గురువారం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటే విద్య దానతంట అదే అలవడుతుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, సంఘ బాధ్యులు గోవర్ధన్ యాదవ్, విజయ్‌కుమార్, ఉస్మాన్ అలీ, టి.వెంకటయ్య, మధుసూధన్, శివరాం, నారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శివరాజ్ దంపతులను సన్మానిస్తున్న జనార్దన్‌రెడ్డి తదితరులు

విద్యుత్‌ను ఆదా చేద్దాం

కోస్గి: విద్యుత్తును ఆదా చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఉండవని తెరాస మండల శాఖ అధ్యక్షుడు అన్నకిష్టప్ప పేర్కొన్నారు. స్థానిక తిరుమల వాచ్ సెంటర్‌లో ప్రభుత్వం రాయితీపై అందించే విద్యుత్తు దీపాల విక్రయానికి గానూ ఏజెన్సీకి అందించారని నిర్వాహకుడు వెంకట్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిరంతర విద్యుత్తును అందిస్తున్నందున ఆదా చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మార్కెట్‌లో రూ.130 విలువ చేసే 9 ఓల్టుల బల్బును ఇక్కడ కేవలం రూ.65కు అందిస్తున్నారని వివరించారు. తక్కువ వోల్టేజీ విద్యుత్తు బల్బులను వాడుకోవడం ఉత్తమమన్నారు.

పనివేళలు పాటించాలి



పాఠశాలను తనిఖీ చేస్తున్న విద్యాధికారి

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలని మండల విద్యాధికారి హబీబ్ సూచించారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆముదాలగడ్డ తండా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, దస్త్రాలను పరిశీలించారు. పాఠ్యాంశాల బోధన ఎలా ఉంది.. ఎంత వరకు బోధించారు.. విద్యార్థుల చదువు.. మొదలైన అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను భాగస్వాములను చేయడంతో పాఠశాలలు బలోపేతం అవుతాయని వివరించారు.

పరిగి

జాతీయ స్థాయిలో కళాకారుడి ప్రతిభ

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు కళాకారుడు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. పట్టణానికి చెందిన నృత్య కళాకారుడు అశోక్ దిల్లీలో గతేడాది డిసెంబరు 29 నుంచి జనవరి 1 2018 వరకు జరిగిన సంస్కృతన్ 2017 జాతీయ స్థాయి నృత్య పోటీల్లో మొదటి స్థానం సాధించారు. పోటీల్లో ఓపెన్ కేటగిరిలో మొదటి స్థానంలో నిలిచారు. దీంతో నిర్వాహకులు అశోక్‌కు ప్రశంసాపత్రం, బహుమతిని అందజేసి అభినందించారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

పరిగి, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా తెరాస ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పార్టీ నాయకుడు కె.మహేష్‌రెడ్డి, విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, మండల పార్టీ అధ్యక్షుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో రూ.5లక్షలు ఎమ్మెల్సీ నిధులతో మురుగు కాల్వ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యం మేరకు తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. పరిగిని కూడా వివిధ రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే విధంగా తమ వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు.



పనులు ప్రారంభిస్తున్న మహేష్‌రెడ్డి



నిర్మాణాలకు ముగ్గులు వేయిస్తున్న అధికారులు

దోమ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శౌచాలయాలను నిర్మించుకోవాలని ఎంపీడీవో ప్రత్యూష, సూపరింటెండెంట్ హరినాథ్‌గౌడ్‌లు అన్నారు. గురువారం దోమ మండల పరిధిలోని బాసుపల్లిలో వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణాలకు ముగ్గులు పోయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించి పేదలు మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ విషయంలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. ఎటుపడితే అటు మల, మూత్ర విసర్జన చేయటంతో పరిసరాలు మురికి కూపంగా మారుతాయన్నారు. దీంతో వ్యాధికారక సూక్ష్మజీవులు పెరిగి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతుందని చెప్పారు. బిల్లుల చెల్లింపులో కొంత జాప్యం జరిగినా ఆర్థిక సహాయం తప్పకుండా అందుతుందని వారు పేర్కొన్నారు. సర్పంచి అనంతయ్య, కార్యదర్శి నరేందర్ స్థానికులు ఉన్నారు.

శ్మశాన వాటిక స్థలం కేటాయింపు

రాకంచర్ల (పూడూరు): గ్రామానికి సంబంధించిన శ్మశాన వాటిక ఏర్పాటుకు స్థలాన్ని ఖరారు చేసినట్లు తిర్మలాపూర్ సర్పంచి పెంటయ్య తెలిపారు. మండల పరిధిలోని రాకంచర్ల సమీపంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. దస్త్రాలను అధికారుల పరిశీలనకు పంపామని చెప్పారు. ఉపాధిహామీ పథకం ద్వారా నిధులు మంజూరయితే అంతిమ సంస్కారాల కోసం వచ్చిన వారికి ఇక్కడ తగిన సౌకర్యాలు కల్పించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అందరూ సహకరించి నిర్మాణాలు పూర్తిచేసే విధంగా చూడాలని ఆయన కోరారు.

నాణ్యమైన విద్యను అందించండి



మాట్లాడుతున్న విద్యాధికారి హరిశ్చందర్

దోమ, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంపీపీ వెంకటయ్య ఎంపీడీ ప్రత్యూష, విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. దోమ విద్యావనరుల కేంద్రంలో మండల పరిధిలోని అన్ని పాఠశాల యాజమాన్య కమిటీలకు ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛైర్మన్లు తమ బాధ్యతలు గుర్తించి ఉపాధ్యాయులతో మంచి సేవలందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పాఠశాల పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుని అందుకు తగిన విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు చదవడం, రాయడం రాకున్నా నిలదీసే అధికారం ఉందన్నారు. పిల్లల భవిష్యత్‌కు చదువు ఎంతో ముఖ్యం చదువు రాకుంటే సదరు ఉపాధ్యాయుడి పై కోర్టులో న్యాయం కోసం పిటిషన్ వేయవచ్చన్న సంగతి గుర్తించాలని సూచించారు. నాణ్యమైన భోజనం అందుతుందా పరిశీలించాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుల పని తీరును పసిగట్టి వారిని తట్టి ప్రోత్సహించాలని అన్నారు. పని చేయని వారిలో మార్పు తీసుకు రావడానికి, ఛైర్మన్లకు ఉన్న అధికారాలను ఉపయోగించుకుని పిల్లలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నియంత్రికకు రక్షణ కంచె ఏర్పాటు చేయాలి



ప్రమాదకరంగా నియంత్రిక

పరిగి, న్యూస్‌టుడే: ప్రమాదకరంగా మారిన నియంత్రిక చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీకి ఆనుకుని ఓ నియంత్రికను ఏర్పాటు చేశారు. అక్కడే చేతి పంపు కూడా ఉంది. విద్యార్థులు నిత్యం అక్కడి నుంచే తిరుగుతుంటారు. ఈక్రమంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శివనామ స్మరణతో మారుమోగుతున్న పాంబండ



మాలధారణ చేస్తున్న అర్చకుడు పాండు



శివ దీక్షను చేపట్టిన స్వాములు

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: బండవెల్కిచర్ల గ్రామంలోని పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం శివనామ స్మరణతో మారు మోగుతోంది. మూడు రోజులుగా ఆయా గ్రామాలకు చెందిన శివ భక్తులు మాలధారణ చేసి శివ దీక్షలు చేపడుతున్నారు. మాలధారణ చేసే భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. అర్చకులు పాండు మాట్లాడుతూ... మండలానికి చెందిన సుమారు 200 మంది శివ భక్తులు దీక్షను చేపట్టడం జరిగిందన్నారు. వీరు 41 రోజుల పాటుగా మండల దీక్షను చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. మహాశివరాత్రి పర్వదినాన శ్రీశైలంలో స్వామిని దర్శించుకున్న అనంతరం స్వాములు దీక్షను విరమిస్తారని చెప్పారు. దేవాలయం దగ్గర ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



లింగంపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ తారిక్ అన్వర్

కుల్కచర్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందని కుల్కచర్ల ఎంపీడీఓ తారిక్ అన్వర్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం లింగంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. పంచాయతీ సర్పంచ్ అంజిలమ్మ, కార్యదర్శి నిరంజన్‌తో మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. ఏఏ రికార్డులను నిర్వహిస్తున్నారని ఆరా తీశారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు. మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

బషీరాబాద్, న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలపై రైతులు మొగ్గు చూపించాలని హైదరాబాద్ సహకార బ్యాంకు అధికారిణి శిరీష పేర్కొన్నారు. ఇందుకోసం రూపే (కిసాన్ క్రెడిట్) కార్డులను అందజేస్తున్నామని వివరించారు. నవాంద్గీ సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతులకు నగదు రహితంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి సహకార సంఘానికి స్వైపింగ్ యంత్రాన్ని అందించామని, రూపే కార్డులతో లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఖాతాలోని డబ్బులను ఇతరుల ఖాతాల్లో జమ చేయడం, రూ.10వేల వరకు సంఘంలోనే నగదును తీసుకోవచ్చన్నారు. స్వైపింగ్ యంత్రం పనితీరు, నగదు రహిత లావాదేవీలను తెరపై చూపించారు. నవాంద్గీ సంఘంలో 4,770 మంది సభ్యులు ఉండగా, 1,551 ఖాతాలు ఆన్‌లైన్ చేశామని సంఘం సీఈఓ వెంకటయ్య తెలిపారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడండి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాండూరు పురపాలక సంఘం అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాత తాండూరులో ఆయుర్వేద ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని, ప్రతి వార్డులో అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని పురపాలక అధికారులకు సూచించారు. పురపాలక కార్యాలయంలో తాత్కాలిక సిబ్బంది నియామకాలకు కౌన్సిల్ తీర్మానం తప్పకుండా ఉండాలన్నారు. త్వరలోనే పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరిస్తామని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. రోడ్ల విస్తరణ చేస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. మొత్తం 44 అంశాలపై కౌన్సిల్‌లో చర్చించారు. అనంతరం డిజిధన్ యాత్రను మంత్రి ప్రారంభించారు. సమావేశంలో ఆర్డీఓ వేణు మాధవరావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు

తాండూరు,న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నుంచి ఆదివారం వరకు రెండు రోజుల పాటు యువతీ యువకులకు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ అధ్యక్షులు నరహరిరెడ్డి, కార్యదర్శి నందీశ్వర్, బాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కో కన్వీనర్ శివకుమార్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనే యువతీ యువకులు శుక్రవారం సాయంత్రంలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆలయ భూములను రక్షించాలని వినతి

మద్దూరు: రేనివట్ల శ్రీకృష్ణ ఆలయం భూములను పరిరక్షించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు రెవెన్యూ కార్యదర్శి పరమాత్మకు వినతిపత్రం అందజేశారు. ఆలయానికి సర్వే నంబర్లు 171, 172, 202, 414, 416లో 38-03 ఎకరాల పొలం ఉందని, ప్రస్తుతం దానిపై కొందరు వ్యక్తులు అక్రమంగా వారి పేర్లపై దస్త్రాలు తయారు చేసుకున్నారని తెలిపారు. భూములను వెలికితీసి తిరిగి ఆలయానికి అప్పగించాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమ్మరి శంకర్, విజయకుమార్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, నర్సింహులు, ఎంపీటీసీ ఆశప్ప పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

మద్దూరు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల పోటీల్లో మద్దూరు బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, పరుగుపందెం, షాట్‌పుట్ పోటీల్లో జిల్లాస్థాయిలో విద్యార్థినులు గెలుపొందారు. కబడ్డీలో నర్మద టీం సభ్యులు మొదటి స్థానం, పరుగుపందెంలో లక్ష్మి మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండవ స్థానంలో శివలీల, మూడవ స్థానంలో కవితబాయిలు నిలిచారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న

ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎస్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

అంతర్గత దారులు... ఇక అద్దమే!

- అన్నీ సిమెంటువే!
- జిల్లాలో రూ.80 కోట్ల ఉపాధి నిధులకు ప్రతిపాదనలు
- ప్రభుత్వానికి నివేదించనున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు

న్యూస్‌టుడే, బషీరాబాద్



నిర్మిస్తున్న సిమెంటు దారి

గ్రామాల్లో అంతర్గత దారులన్నీ అద్దంలా మారనున్నాయి. ప్రస్తుతం గుంతలు, రాళ్లతో అధ్వానంగా ఉన్న వాటిని సిమెంటు రోడ్లుగా మార్చేందుకు ఆయా మండలాలు, గ్రామాల ప్రజా ప్రతినిధులు ద్వారా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రెట్టింపు నిధులను రాబట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులకు ప్రతిపాదనలు పంపించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు.

- ఒక్కో మండలం నుంచి రూ.3-5 కోట్ల వెచ్చించి సిమెంటు రోడ్లను నిర్మించనున్నారు.
- 2016-17 సంవత్సరానికి గాను జిల్లాలో రూ.43.31 కోట్ల ఉపాధి నిధుల వ్యయంతో గతేడాది జూలై మాసంలో పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు.
- ఈఏడాది వికారాబాద్ జిల్లాలోని 18 మండలాలు, 367 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు రూ.80 కోట్ల మేరకు సిమెంటు దారులకు నిధులు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి నివేదించనున్నారు. ఈ మేరకు ఆయా మండలాల వారీగా పంచాయతీ గ్రామాలు, అనుబంధ, గిరిజన తండాల్లో సిమెంటు దారులు ఎక్కడెక్కడ అవసరమనే నివేదికను స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ప్రతిపాదనలు భారీ..

జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలు, అనుబంధ, గిరిజన తండాల్లో సిమెంటు దారి లేదనకుండా ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సిమెంటు దారుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యం ఇవ్వగా, ఈ ఏడాది అనుబంధ గ్రామాలు, గిరిజన తండాలకు నిధులు కేటాయింపునకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపిస్తున్నారు.

- గతేడాది తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్, తాండూరు, యాలాల, పెద్దేముల్ మండలాల్లో 307 సిమెంటు దారుల నిర్మాణానికి రూ.10.19 కోట్లు మంజూరు కాగా, బషీరాబాద్ మండలంలోని 16 పంచాయతీల పరిధిలో ఉపాధి నిధులు రూ.2.25 కోట్లు, దౌల్తాబాద్ మండలానికి రూ.5.21 కోట్లతో సిమెంటు దారులకు నిధులు వచ్చాయి. ఇంత భారీగా సిమెంటు దారులకు నిధులు రావడం జరిగింది. ఇదే తరహాలో ప్రస్తుతం ఆయా మండలాల నుంచి రెట్టింపు ప్రతిపాదనలతో ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే, నిధుల మంజూరు ఆలస్యం కావడంతో ఆర్థిక సంవత్సరం (మార్చి 31) దగ్గరపడుతుందని, నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందని అధికారుల ఒత్తిడి చేయడంతో గతేడాది సిమెంటు దారుల నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. ఈ ఏడాది అలా కాకుండా ఎక్కువ సమయం ఇవ్వాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

రెండు రోజుల్లో పూర్తి నివేదిస్తాం

– మనోహర్, ఈఈ పంచాయతీరాజ్, వికారాబాద్

జిల్లాలో అన్ని గ్రామాల్లో సిమెంటు దారుల నిర్మాణం కోసం మండలాల వారీగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రెండు రోజుల్లో పూర్తి చేసిన ప్రణాళికను ఉన్నతాధికారుల ద్వార ప్రభుత్వానికి నివేదిస్తాం. జిల్లాలో సుమారు రూ.80 కోట్ల వరకు నిధులు అవసరమని అంచనా. అన్ని మండలాల ప్రణాళిక రాగానే నిధుల ప్రతిపాదన లెక్క పక్కాగా తెలుస్తుంది. నిధులు వచ్చాక పనులు నాణ్యతగా పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.


మైనార్టీ గురుకుల పాఠశాల భవనానికి రూ.19కోట్లు

రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల ఛైర్మన్ నాగేందర్‌గౌడ్

తాండూరు, న్యూస్‌టుడే: తాండూరులో మైనార్టీ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వం రూ.19కోట్లను మంజూరు చేసిందని రాష్ట్ర విద్య, మౌలిక వసతుల ఛైర్మన్ నాగేందర్‌గౌడ్ తెలిపారు. తాండూరులో గురువారం నిర్వహించిన తెరాస విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. మైనార్టీ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో స్థానికంగా అద్దె భవనంలో కొనసాగుతుందన్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం రూ.19 కోట్లతో భవన నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసిందని చెప్పారు. త్వరలోనే శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సొంత భవనంలో విద్యార్థులకు అవసరమైన ఫర్నీచర్, ఇతర వసతులను సమకూర్చనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వసతి గృహాల్లో విద్యార్థులకు వేడినీటి ప్రాజెక్టును త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

రాష్ట్ర స్థాయి నడక పోటీల్లో ద్వితీయ స్థానం

వికారాబాద్, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన ఐదు కిలోమీటర్ల నడక పోటీలో ప్రతిభ కనబర్చి వికారాబాద్ జీవిత బీమా సంస్థలో సహాయకునిగా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. దీంతో జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నారు. వికారాబాద్ మండలం గోధుమగూడకు చెందిన సత్తయ్య దశాబ్దంన్నర పాటు సైనికుడిగా సేవలు అందించి, మాజీ సైనికోద్యోగుల కోటాలో ఎల్ఐసీలో జూనియర్ సహాయకునిగా ఉద్యోగం పొందారు. జాతీయ స్థాయి నడక పోటీల జట్టుకు ఎంపికైన సత్తయ్యను పలువురు అభినందించారు.



ద్వితీయ బహుమతి అందుకుంటున్న సత్తయ్య

'ప్రజాస్వామ్యం ముసుగులో నియంత పాలన'



మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితారెడ్డి

తాండూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం ప్రజాస్వామ్య ముసుగులో నియంత పాలన కొనసాగిస్తుందని మాజీ హోంశాఖ మంత్రి సబితారెడ్డి విమర్శించారు. తాండూరు మండలం కోటబాస్పల్లిలో గురువారం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించే వారి గొంతుకలను నొక్కేస్తుందన్నారు. ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వంటి వారిని అరెస్టు చేయడం ఇందులో భాగమేన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు ఇచ్చామని గొప్పగా చెబుకుంటున్న ప్రభుత్వం ఒక్క విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయలేక పోయిందని చెప్పారు. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని చెప్పారు. కొడంగల్ నియోజకవర్గంలో ఒక్క రేవంత్‌రెడ్డిని ఓడించడానికి పది మంది మంత్రులు ఇప్పటి నుంచే హడావుడి చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి కోసమని నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఆపని ఎందుకు చేయలేదన్నారు. చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం నీరే రాని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఆసక్తిని చూపుతుందని చెప్పారు. అంతకు ముందు ఆమె తన తల్లి వెంకటమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కార్తీక్‌రెడ్డి, తాండూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ సునీతాసంపత్, మాజీ ఛైర్మన్లు విశ్వనాథ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, సబితారెడ్డి సోదరుడు నర్సింహారెడ్డి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు రవికుమార్, శ్రీనివాస్‌తో పాటు తాండూరు, పరిగి, కొడంగల్, వికారాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రవాణా వ్యవస్థ పటిష్టమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి) డబ్బులు చెల్లిస్తామన్నారు. పట్టణంలోని అన్ని ప్రధాన రోడ్లను విస్తరిస్తామని, కూరగాయలను రోడ్లపై కాకుండా రైతు బజారు లోనే విక్రయించాలని మంత్రి సూచించారు. త్వరలోనే ఇంటింటికీ తాగు నీటిని అందించటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఎంఐడీసీ అధ్యక్షుడు పర్యాద కృష్ణమూర్తి, విద్య మౌలిక సదుపాయాల సంస్థ అధ్యక్షుడు నాగేందర్‌గౌడ్, తెరాస రాష్ట్ర నాయకులు కరుణం పురుషోత్తమరావు, లారీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భగవాన్ కరీం, కార్యదర్శి సుమీత్‌గౌడ్, పురపాలక సంఘం అధ్యక్షురాలు సునీత, ఆర్టీఏ సభ్యులు జావెద్, నాయకులు అబ్దుల్ రవూఫ్, ముస్తఫా, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చుదువుకోమని తండ్రి మందలింపు..

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

తాండూరు, న్యూస్‌టుడే: బాగా చదువుకోవాలని తండ్రి మందలించారని ఓ బాలుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన యాలాల మండలం అక్కంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. యాలాల ఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన మడిగే అనిల్‌కుమార్(17) తాండూరు పట్టణంలోని అంబేడ్కర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రోజూ కళాశాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఖాళీగా తిరుగుతున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రెండు సబ్జెక్టుల్లో అనుత్తీర్ణుడయ్యాడు. రెండో సంవత్సరం చదువూ అలాగే అవుతుందనే ఉద్దేశంతో తండ్రి రాములు కుమారుడిని గురువారం ఉదయం మందలించారు. దీంతో ఆగ్రహంతో అనిల్‌కుమార్ తమ పొలానికి వెళ్లి, అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం తాండూరులోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వికారాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలుడి తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కేకు తెచ్చేందుకు వెళ్లి ఒకరి అదృశ్యం


సికిందర్

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: కేకు తెచ్చేందుకు వెళ్లి ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ ప్రణయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మోమిన్‌పేట గ్రామానికి చెందిన షేక్ సికిందర్ గత నెల 31న నూతన సంవత్సర వేడుకలకు కేక్ తీసుకువస్తానని ఇంటి నుంచి వెళ్లారు. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో ఆయన భార్య గురువారం మోమిన్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తప్పిపోయిన వ్యక్తి లేత నీలం రంగు చొక్కా, జీన్ ప్యాంటు ధరించి ఉన్నారని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 94406 27252 చరవాణి సంఖ్యకు సమాచారం అందించాలని సూచించారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఖమ్మంలో ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు


మహిళా విభాగంలో మూడవ స్థానంలో నిలిచిన రంగారెడ్డి జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పురుషులు, మహిళల జట్లు పాల్గొన్నాయి. పోటీలు హోరాహోరీగా నడిచాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగులో తుదిపోటీలు రసవత్తరంగా సాగాయి. పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు విజేతగా నిలవగా ద్వితీయ స్థానంలో రంగారెడ్డి జిల్లా జట్టు, తృతీయ స్థానంలో వరంగల్ జట్టు నిలిచాయి. మహిళల విభాగంలో హైదరాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో మెదక్, రంగారెడ్డి జట్లు నిలిచాయి. విజేతలకు స్థానిక ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

వ్యాఖ్యాత ప్రదీప్ కౌన్సెలింగ్‌కు గడువు తేదీ నేడు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మద్యం తాగి కారు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డ వ్యాఖ్యాత ప్రదీప్ గురువారం కూడా కౌన్సెలింగ్‌కు రాలేదు. బేగంపేటలోని ట్రాఫిక్ శిక్షణా కేంద్రానికి ప్రదీప్ కౌన్సెలింగ్‌కు హాజరుకావలసి ఉంది. అనంతరం ఆయనను కోర్టు ముందు హాజరుపరుస్తారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే గడువు శుక్రవారంతో ముగుస్తుంది. దీంతో ప్రదీప్ తప్పనిసరిగా శుక్రవారం కౌన్సెలింగ్‌కు వచ్చే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. గురువారం సుమారు వంద మంది వరకు మందుబాబులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు.




మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

సమావేశానికి హాజరైన కార్యకర్తలు

అబద్ధాలు చెప్పే కాంగ్రెస్‌ను నమ్మవద్దు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు, న్యూస్‌టుడే: ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో గ్రామాల్లోకి వచ్చి అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ చెప్పే కాంగ్రెస్ నాయకుల అబద్ధాలను ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. తాండూరులోని మంతటి పాండయ్య కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన తాండూరు నియోజకవర్గం తెరాస విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలు లేకున్నా తెరాస ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడంతో పాటు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో రూ.600 కోట్ల వ్యయంతో ఇంటింటికి తాగునీరు సరఫరా చేయడానికి మిషన్ భగీరథ, రూ.2.80 లక్షల కోట్ల వ్యయంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి సాగు నీరు అందిస్తామని చెప్పారు. తాండూరు పట్టణాభివృద్ధికి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రకటించిన రూ.50 కోట్లలో ఇప్పటికే రూ.26 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. తాండూరు-హైదరాబాద్ రోడ్డు మార్గంలో నిర్మాణం చేపడుతున్న కేసీఆర్‌నగర్‌లో అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు. సంక్రాంతి పండగ తర్వాత నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో చేపట్టే పర్యటనను బషీరాబాద్ మండలం నుంచి ప్రారంభిస్తామన్నారు. చేవెళ్ల లోక్‌సభ స్థానం పార్టీ పరిశీలకులు, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కోరి రూ.40వేల కోట్ల బడ్జెట్‌ను తెరాస ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్ర విద్యా మౌలిక వసతుల కల్పన సంస్థ ఛైర్మన్ నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తే 2019 ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేయకుండా తెరాసకు ప్రచారం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకుడు జానారెడ్డి ఆ మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ప్రస్తుతం కొడంగల్ ఎమ్మెల్యే ఉద్యమ సమయంలో పరిగిలో ఉద్యమకారులు దాడి చేస్తే కొడంగల్‌కు పారిపోయి కూర్చున్నారని విమర్శించారు. రాష్ట్ర వైద్య, మౌలిక వసతుల ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తాండూరు నియోజకవర్గంలో తెరాసకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందన్నారు. కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తమరావు, తాండూరు పట్టణం, పెద్దేముల్, తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాల తెరాస అధ్యక్షులు అబ్దుల్‌రవూఫ్, కోహీర్ శ్రీనివాస్, గుర్రం రాందాసు, సిద్రాల శ్రీనివాస్, వెంకట్ రాంరెడ్డి, తాండూరు, యాలాల ఎంపీపీలు కోస్గిలక్ష్మమ్మ, సాయన్నగౌడ్, తాండూరు జడ్పీటీసీ సభ్యులు రవిందర్‌గౌడ్, డీసీసీబీ అధ్యక్షులు పెంటారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి, తాండూరు మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

'గేటు' కష్టాలకు చెల్లు!

(మొదటిపేజీ తరువాయి) అనంతగిరి కొండను ఎక్కే సమయంలో తరచూ ఆగిపోతున్నాయి. సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయంగా కెరెల్లి నుంచి బుగ్గలింగేశ్వరస్వామి ఆలయం మీదుగా రామయ్యగూడ వైపు వాహనాలను మళ్లించారు. ఈ దారిలో రైల్వేకు సంబంధించి మరో గేటు ఉంది. అంతంతమాత్రంగా రాకపోకలు సాగే గంగారం రహదారిపైనా మరో గేటు ఉంది.

★ సదాశివపేట మార్గంలోని కొత్తగడి సమీపంలో మరో రెండు గేట్లు ఉన్నాయి. ఇలా పురపాలక సంఘం పరిధిలో మొత్తం అయిదు రైల్వే గేట్లు ఉండటంతో ప్రయాణికుల విలువైన సమయం వృధా అవుతోంది. ఈ సమస్యను వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు, పురపాలక సంఘం పాలకవర్గం సభ్యులు కలిసి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ దీనికి సంబంధించిన ప్రతిపాదనలు అందించాలని సూచించారు. ఫలితంగా వికారాబాద్-హైదరాబాద్ రహదారిలో ప్రస్తుతం ఉన్న పైవంతెన పక్కనే మరో వంతెన, తాండూరు రహదారిలో కోర్టుకు సమీపంలో మరో వంతెన నిర్మాణానికి ప్రతిపాదించారు. గంగారం, రామయ్యగూడ రహదారి, కొత్తగడి సమీపంలోని రైల్వే క్రాసింగ్ గేట్ల స్థానంలో భూగర్భ మార్గాలు నిర్మించాలని సూచించారు. వారి ప్రతిపాదనలకు జీఎం సానుకూలంగా స్పందిస్తూ సమగ్ర నివేదిక కావాలని కోరినట్లు సమాచారం. దాంతో ప్రస్తుతం పురపాలక సంఘం సిబ్బంది వంతెనలు, అంతర్గత రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులు, వాటి ఊహాచిత్రాలు ఇతర అంశాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. అన్ని సకాలంలో సమకూరితే జిల్లాకేంద్రం ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

రామయ్యగూడ రోడ్డుపై భూగర్భమార్గం

–సత్యనారాయణ, వికారాబాద్ పురపాకల సంఘం అధ్యక్షుడు

రైల్వే గేట్లతో ప్రజల ఇబ్బందులను రైల్వే జీఎంకు విన్నవించాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రతిపాదనలు అందించాం. ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్యగూడ రహదారిలోని గేటు స్థానంలో భూగర్భ మార్గం(అండర్ పాస్) నిర్మాణానికి అనుమతులు సైతం వచ్చాయి. మిగిలిన వాటికి నిధులు కేటాయిస్తారని ఆశిస్తున్నాం.

'సౌర'.. సౌకర్యం!

(మొదటిపేజీ తరువాయి) రూ.6.37 లక్షలు వెచ్చిస్తున్నారు. ఇందుకో రూ.4.37 లక్షలను గత పాలనాధికారిణి దివ్య సొంత నిధుల నుంచి కేటాయించారు. నెడ్‌క్యాప్ రూ.2.20 లక్షలు కేటాయించింది. నాలుగు పరికరాలకు రూ.25 లక్షలు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. నాలుగు ఎస్సీ వసతి గృహాలకు, నాలుగు ఎస్టీ గురుకుల పాఠశాలలకు మొత్తం రూ.50 లక్షలు వెచ్చిస్తున్నారు.

తగ్గనున్న బిల్లుల భారం

గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యుత్తు బిల్లులు భారం అధికమవుతుంది. వీటిని చెల్లించలేక ఓ సమయంలో విద్యుత్తును తొలగించే సందర్భాలు ఉన్నాయి. ప్రతి వసతి గృహానికి నెలకు రూ. విద్యుత్తు బిల్లులు రూ.15 వేల వరకు వస్తుంది. సౌర వ్యవస్థతతో వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు విద్యుత్తు బిల్లుల భారం తప్పనుంది.

త్వరలోనే ఏర్పాటు కానున్నాయి

–హనుమంత్‌రావు, ఎస్టీ గురుకుల పాఠశాలల అధికారి

మొదటి దశలో నాలుగు గురుకుల ఆశ్రమ పాఠశాలలకు సౌర విద్యుత్తు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయి. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. దీంతో విద్యార్థులకు నిరంతర విద్యుత్తు సరఫరా ఉండనుంది. పరీక్షల సమయంలో సమస్య ఉండదు. అన్నీ గురుకుల పాఠశాలోల వీటిని ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నాం.

జవజీవాలు వచ్చేదెలా!

(మొదటిపేజీ తరువాయి) వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19)లో పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇదీ పంపిణీ తీరు

ఒక్కో యూనిట్‌లో ఇరవై గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. యూనిట్‌కు రూ.1.25 లక్షలు కాగా ప్రభుత్వం 75 శాతం అంటే రూ.93,750 ఇస్తుండగా లబ్ధిదారు వాటా కింద రూ.31,250 భరించాల్సి ఉంటుంది. ఇందులో రూ.1.11 లక్షలు గొర్రెల కొనుగోలుకు మిగతా మొత్తాన్ని బీమా, రవాణా, మందుల కొనుగోలు కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఈ సంవత్సరం 10,500 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3,550 యూనిట్లను పంపిణీ చేశారు. ఇంకా 6,950 యూనిట్లను పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో ఇప్పటికే 15 మండలాల్లో గొర్రెలను పంపిణీ చేశారు. మరో మూడు మండలాల్లో ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంది.

గొర్రెలు దొరకని పరిస్థితి

గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా వాటిని కొనుగోలు చేసేందుకు అధికారుల బృందాలు ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. అక్కడే బసచేస్తున్నారు. కర్నూలు, అనంతపూర్, గుంటూరు ప్రాంతాల్లో కొనుగోలుచేశారు. అక్కడ ఇప్పుడు దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో కర్ణాటకకు వెళ్లారు. ప్రధానంగా యాద్గిర్, గుల్బర్గా జిల్లాల నుంచి గొర్రెలను తీసుకొస్తున్నారు. లబ్ధిదారులను పశువైద్యశాఖ అధికారులు అక్కడికి తీసుకెళ్లి వారు నచ్చిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. లబ్ధిదారులు కొన్నింటిని చూసి నచ్చడం లేదు. దీంతో గొర్రెల కొనుగోలుకు పలుమార్లు తీరగాల్సి వస్తోంది. గడువు మరో మూడు నెలలు మాత్రమే మిగిలి ఉంది. సంబంధిత అధికారులు లక్ష్యం పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప ఇది పూర్తయ్యేలా కనిపించడం లేదు.

లక్ష్యం పూర్తి చేస్తాం

–సత్యనారాయణ, జిల్లా పశువైద్యాధికారి

ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తాం. అర్హులైన వారికి గొర్రెలను పంపిణీ చేస్తున్నాం. అవసరమైన మేరకు జీవాలు లభించడం లేదు. మేం చూపించిన వాటిని లబ్ధిదారులు నచ్చడం లేదు. ఇది కూడా ఆలస్యానికి కారణం అవుతోంది. గడువులోగా అందరికీ గొర్రెలను పంపిణీ పూర్తి చేస్తాం. రెండో విడత ప్రక్రియ ప్రారంభించేందుకు రూ.5 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి.




జిల్లాలో సుంకం (రాయల్టీ) వసూళ్ల ప్రక్రియలో అక్రమాలకు కళ్లెం వేసేదిశగా అడుగులు పడుతున్నాయి. ఇన్నాళ్లూ ఎగవేతకు పాల్పడుతున్న వారిపై కొరఢా ఝుళిపిస్తున్నారు. గనుల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుంకం వసూళ్లలో పక్కాగా వ్యవహరిస్తున్నారు. దీంతో నెలరోజులుగా అక్రమాలను కొంతవరకు తగ్గించడంతో గనుల శాఖకు ఏకంగా మూడింతల ఆదాయం పెరిగింది. నిబంధనల్ని మరింత కఠినంగా అమలు చేస్తే గనుల శాఖ ఆదాయం ఇంకా పెరిగే ఆస్కారముంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.

సుంకం.. పల్లె ప్రగతి పథం

- నెలకు మూడింతలు పెరిగిన గనులశాఖ ఆదాయం
- ఏడాదికి రూ.3కోట్ల అదనపు రాబడి
- గ్రామాలకు దక్కనున్న నిధులు

తాండూరుగ్రామీణ, న్యూస్‌టుడే:

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని పద్దెనిమిది మండలాల్లో 2,117 ఎకరాల్లో చిన్న తరహా ఖనిజాల కింద వచ్చే నిక్షేపాలు, 2,792 ఎకరాల్లో పెద్ద తరహా ఖనిజాల పరిధిలోకి వచ్చే గనులు ఉన్నాయి. వీటిలో నాపరాయికి వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లో మంచి గిరాకీ ఉంది. తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, బషీరాబాద్ మండలాల పరిధిలో 400 పైగా గనులలో నాపరాళ్లను వెలికి తీస్తున్నారు. వీటిని లారీల్లో తాండూరు, యాలాల, బషీరాబాద్ మండలాలతో పాటు పట్టణ పరిసరాల్లోని వెయ్యి వరకున్న నాపరాయి పరిశ్రమలకు తరలిస్తున్నారు. ఆయా పరిశ్రమల్లో కార్మికులు కొలతల ప్రకారం కోతలు పూర్తిచేసి నునుపు చేస్తారు. వ్యాపారులు వాటిని విక్రయిస్తారు. ఈ క్రమంలో గనుల నుంచి లారీల్లో తరలించేందుకు గనుల శాఖకు సుంకం చెల్లించాల్సి ఉంది. ఘనపు మీటర్‌కు రూ.8చొప్పున చిన్నలారీలోని నాపరాళ్లకు రూ.1100 నుంచి రూ.1,150 వరకు గనుశాఖ వసూలు చేస్తూ అనుమతి పత్రాన్ని జారీ చేస్తుంది. ఇలా అనుమతి ఒక్క సుంకం పత్రంతో లారీ చోదకులు గతంలో నాలుగు ట్రిప్పుల వరకు నాపరాళ్లను తరలించి సొమ్ము చేసుకునేవారు. తాజాగా గనులశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో నిబంధనల ప్రకారం ఒక పత్రానికి ఒక ట్రిప్పు నాపరాయి మాత్రమే తరలించేందుకు అనుమతిస్తున్నారు. దీంతో లారీ చోదకులు అదనంగా తరలించే మూడు ట్రిప్పులకు అడ్డుకట్టపడింది. ఇన్నాళ్లు ఒక్క పత్రంతో నాలుగు ట్రిప్పులు తరలించిన లారీ చోదకులు నెలరోజుల నుంచి నిబంధనలు కఠినంగా అమలు చేయడంతో దీంతో సంఘాలు, బడా వ్యాపారులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఒక పత్రానికి రెండు ట్రిప్పులు తరలించేందుకు అనుమతించేలా ఒప్పించగలిగారు.



పత్రాలను పరిశీలిస్తున్న గనుల శాఖ సిబ్బంది



లారీల్లో రాత్రిపూట చెంగోల్ మార్గంలో నాపరాయి తరలింపు

గణనీయంగా పెరిగిన ఆదాయం

ఒక సుంకం పత్రంతో నాలుగు ట్రిప్పుల్లో నాపరాయి తరలించడం వల్ల గనులశాఖకు నెలకు రూ.7లక్షలు మాత్రమే వచ్చేది. నెలరోజుల నుంచి అధికారులు తీసుకున్న చర్యలతో గనులశాఖ ఆదాయం మూడింతలు పెరిగింది. గతనెలలో రూ.32లక్షల ఆదాయం సమకూరగా, రూ.25లక్షలు అదనంగా వచ్చినట్లు గనుల శాఖ కార్యాలయం అధికారులు పేర్కొంటున్నారు. ఈ లెక్కన సుంకం ద్వారా ఇకపై ఏడాదికి రూ.3కోట్ల అదనపు ఆదాయం దక్కనుంది. ఇన్నాళ్లు నిబంధనల్ని గాలికి వదిలేసిన అధికారులు తాజాగా నిబంధనలు అమలుపై దృష్టి సారించడంతో గనులశాఖ ఆదాయం పెరిగింది. నిబంధనలను మరింత పక్కాగా అమలు చేస్తే ఇంతకు రెండింతల అధిక ఆదాయం సమకూరనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గ్రామాలకు దక్కనున్న సగం వాటా

నిక్షేపాల తరలించేందుకు వసూలుచేస్తున్న సుంకం ద్వారా గనులశాఖకు సమకూరిన ఆదాయంలోంచి యాభైశాతం నిధుల్ని సంబంధిత గ్రామపంచాయతీలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం సుంకం ద్వారా అదనంగా పెరిగిన ఆదాయంతో గ్రామపంచాయతీలకు పెద్దఎత్తును నిధులు దక్కనున్నాయి. ఏడాదికి రూ.3కోట్ల అదనపు ఆదాయం వస్తుందని గనులశాఖ అధికారులు అంచనా వేశారు. దీంతో ఇందులో రూ.1.5కోట్లు గనుల గ్రామాలకు అందజేయనున్నారు. మంత్రి అధ్వర్యంలో ఆయా గ్రామాలకు నిధుల కేటాయింపులు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాలకు దక్కనున్న నిధులతో రహదారులు, మురుగుకాల్వలు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, పర్యావరణం మెరుగు వంటి మౌలిక సదుపాయాల్ని కల్పించేందుకు ఖర్చు చేసేందుకు వీలుంటుంది.

నిబంధనల్ని అమలు చేస్తున్నాం: శామ్యూల్‌జాకబ్, ఏడీ, గనులశాఖ

నాపరాయి తరలించేందుకు సుంకం చెల్లింపుల్లో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రాబడుతున్నాం. సుంకం ఎగవేయకుండా సిబ్బందితో తనిఖీలు చేయిస్తున్నాం. గడిచిన నెలలో అదనంగా రూ.25లక్షల ఆదాయం వచ్చింది. ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతోపాటు గనులున్న గ్రామాలకు నిధులు సమకూరుతాయి. అభివృద్ధితో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు ఈ నిధులు ఖర్చు చేయవచ్చు.

ఖర్చులు తగ్గించి.. సేవలో తరించి..!

సత్యసాయి సేవా సమితి ఔదార్యం ● పలువురికి అండగా నిలుస్తున్న వైనం



నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న ప్రతినిధులు

న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

సాధారణంగా చాలా మంది మంచి ఆదాయం వస్తుంటే విచ్చల విడిగా ఖర్చు చేస్తుంటారు. మరికొందరు జల్సాలు చేస్తారు. ఇతరులకు ఏదైనా సాయం చేయాలంటే విరాళాలు సేకరిస్తారు! ఇందుకు భిన్నంగా ఓ స్వచ్ఛంద సంస్థ తన ప్రత్యేకను చాటుతోంది. తాండూరులోని సత్యసాయి సేవా సమితిలోని 300 సభ్యులు వృథా ఖర్చులు పూర్తిగా తగ్గించుకోని, అవసరమైన వాటిలోనూ సాధ్యమైనంత ఆదా చేసి, మరికొంత పొదుపు చేస్తారు. ఇలా ఆదా, పొదుపు చేసిన సొమ్ముతోనే పేదలకు సేవలు అందిస్తున్నారు. పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో ఆ సంస్థను అటు పేద ప్రజలతో పాటు అందరూ అభినందిస్తున్నారు.

విద్యార్థులకు చేయూత...

సమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకూ చేయూతనిస్తున్నారు. వారికి పాదరక్షలు, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందజేస్తున్నారు. కొందరు విద్యార్థులకు కొంత ఆర్థిక సహాయం సైతం చేస్తున్నారు. పేద విద్యార్థులకు సత్యసాయి నిలయంలో ఆవాసం సైతం కల్పించారు. వారికి అక్కడే భోజనం కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు నీతి వాక్యాలు, పద్యాలు వంటివి నేర్పిస్తూ వారిని సన్మార్గంలో నడిపిస్తున్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

సత్యసాయి జయంతి రోజు నవంబరు 23న పేద మహిళలకు ఏటా కుట్టు మిషన్లు అందజేస్తారు. వీటితో పాటు పేదలకు నెలకు సరిపడా నిత్యవసరాల సరకులు అందజేస్తారు. బియ్యం, పప్పులు, నూనె వంటివి ఉచితంగా అందజేస్తారు. ప్రతి గురువారం జిల్లా ఆస్పత్రిలో 300 మందికి ఉచితంగా భోజనం అందిస్తున్నారు..

స్వచ్ఛ భారత్‌లో భాగస్వామ్యం

సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారు. ప్రతి నెలా ఒక ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల జిల్లా ఆస్పత్రిలోని శవగారంలో కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ దుర్వాసన తొలగించారు. ఆస్పత్రి ఆవరణ అంతా పరిశుభ్రం చేశారు.

చలివేంద్రాలతో తీరుస్తున్న దాహం

సత్యసాయి సేవా పమితి ఆధ్వర్యంలో ఏటా వేసవిలో పట్టణంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తుంటారు. చలి వేంద్రాల ద్వారా ప్రజలకు దాహాన్ని తీరుస్తున్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టేషన్‌లో చలి వేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు నీటిని అందిస్తారు.

హరితహారంతో పర్యావరణ పరిరక్షణ

సమితి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. ఏటా జూన్, జులై నెలల్లో ప్రభుత్వం నిర్వహించే హరితహారం కార్యక్రమంలో భాగం మొక్కలు నాటుతున్నారు. గతేడాది హరిత హారంలో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టేషన్‌లో మొక్కలు నాటారు. ఆయా మొక్కలకు నిత్యం నీరు పోయించి కాపాడుతున్నారు.



హరిత హారంలో మొక్కలు నాటేందుకు తీసుకువెళ్తూ..



ఎన్కేపల్లిలో నిర్మించిన ట్యాంకు

తాగు నీటి ట్యాంకుల నిర్మాణం

గ్రామాల్లో తాగు నీటి సమస్యను కొంత వరకు అధిగమించటానికి సమితి ఆధ్వర్యంలో నీటి ట్యాంకులు నిర్మించారు. కొడంగల్ నియజకవర్గంలోని ఎన్కేపల్లి గ్రామంలో రూ.లక్ష ఖర్చు చేసి ట్యాంకులు నిర్మించారు. గ్రామ ప్రజలు ఆయా ట్యాంకుల నుంచి నీళ్లను పట్టుకుంటున్నారు. నీటి ట్యాంకుల నిర్మాణంతో తమకు నీటి సమస్య తీరిందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

నిస్వార్థ సేవే లక్ష్యం: జగన్ సింగ్ ఠాకూర్, జిల్లా అధ్యక్షుడు



తాండూరులో సత్యసాయి సేవ సమితి 1990లో ఏర్పాటైంది. సంస్థ నిబంధనల ప్రకారం తొమ్మిది విషయాల్లో ఆసక్తి ఉన్నవారిని సభ్యులుగా చేర్చుకుంటాం. ఎలాంటి సభ్యుత్వ రుసుం ఉండదు. ప్రస్తుతం 300 మంది సభ్యులు ఉన్నారు. పేద ప్రజలకు ఏం కావాలో అవి అందించడమే సమితి లక్ష్యం.

ప్రతి వారం ఉచిత వైద్య శిబిరం


సమితి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి వారం శిబిరంలో సుమారు 100 మంది వరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు. ఇలా పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేస్తారు. శిబిరంలో అత్యధికంగా పేద ప్రజలే వైద్య సేవలు పొందుతారు. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల నుంచి వివిధ ఆరోగ్య సమస్యలతో శిబిరానికి వచ్చి సాంత్వన పొందుతూ ఉంటారు.



పేదలకు ఉచిత వైద్య సేవలు

మూగజీవాలకు సేవలు

సేవా సమితి ప్రతినిధులు మనుషులకే కాదు, మూగజీవాలకు సేవలు అందిస్తున్నారు. తాండూరు మండలం చెన్‌గేష్‌పూరు గ్రామంలో రూ.10వేలు ఖర్చు చేసి మూగజీవాలకు నీటి తొట్టెల నిర్మించారు. గ్రామంలోని ఆవులు, గేదెలు, ఇతర మూగజీవాలలు వేసవిలో సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెలోని నీటిని తాగి దాహం తీర్చుకుంటున్నాయి. తమ గ్రామంలో పశువులకు నీటి తొట్టెను నిర్మించి సమస్యను పరిష్కరించారని సమితి ప్రతినిధులను గ్రామస్థులు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తుంటారు. రెండు నెలలకోసారి గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా కావాల్సిన మందులు, గడ్డి విత్తనాలు ఉచితంగా అందజేస్తారు.



చెన్‌గేష్‌పూర్‌లో పశువుల నీటి తొట్టె

సమయపాలన.. సమగ్ర విద్య



మొక్కలను నీళ్లు పోస్తున్న విద్యార్థులు

- దాతల సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహం
- హెచ్‌ఏఎల్ సాయంతో గదులకు హంగులు, ప్రహరీ
- కొంషట్‌పల్లి బడి అంటే అందరికీ ఇష్టం

న్యూస్‌టుడే, మర్పల్లి

సర్కారు ప్రభుత్వం బడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోంది. దీంతో పాటు దాతల దాయం సద్వినియోగం చేసుకుంటున్న పాఠశాలలు చక్కగా విద్యను అందిస్తున్నాయి. మర్పల్లి మండలం కొంషట్‌పల్లి ఉన్నత పాఠశాలలో 82 మంది విద్యార్థులు చదువుతుండగా 8 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఏడాది వ్యవధిలో అన్ని సౌకర్యాలు సమకూరడంతో ఇప్పుడు అందరికీ ఇష్టమైన బడిగా మారింది.

గంట కొట్టే ముందే: పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు జహీరాబాద్, సంగారెడ్డి, సదాశివాపేటలలో నివాసం ఉంటున్నారు. అయినప్పటికీ ప్రతి రోజు ఉపాధ్యాయులు సమయానికి హాజరవుతారు. దీంతో విద్యార్థులూ సమయపాలన పాటిస్తున్నారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:45 వరకు తప్పనిసరిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో ఉంటున్నారు. దీంతో కాలమాన పట్టిక ప్రకారం పాఠ్యాంశాలు పూర్తవుతున్నాయి. పాఠశాలలో పలు రికార్డుల్లో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, క్రీడలు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల సమయపాలన, నిర్వాహణ వ్యయం, సమావేశాలు ఇలా ప్రతి దస్త్రం చక్కగా నిర్వహిస్తున్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ: విద్యార్థులు చదువుల్లో రాణించే విధంగా అప్పుడప్పుడు క్విజ్ పోటలు, చిన్న పరీక్షలు నిర్వహించి ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సకాలను అందిస్తున్నారు. ప్రతి రోజు డిజిటల్ తరగతులు నిర్వహిస్తూ.. విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నారు. దీంతో విద్యార్థులు చదువులపై ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది 24 మంది పదోతరగతి పరీక్షలకు హాజరైతే 20 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది వంద ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

ఆకర్షణీయంగా పాఠశాల భవనాలు: రెండేళ్ల క్రితం హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ రూ.10లక్షలు వ్యయం చేసి రెండు తరగతుకు పూర్తిగా మరమ్మతులు చేసింది. గదుల్లో ఖరీదైన టైల్స్ వేసి ఆకర్షణీయంగా తయారుచేశారు. ప్రహరీ నిర్మించి రక్షణ కల్పించారు. తాగు నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు చేయడంతో స్వచ్ఛమైన నీరు అందుతుంది.

1200 మొక్కల సంరక్షణ: మర్పల్లి మండలంలో ఎక్కడలేని విధంలో మూడున్నర ఎకరాల్లో పాఠశాల విస్తరించి ఉంది. ఇక్కడ హరితహారంలో భాగంగా మూడు దశల్లో 1500 మొక్కలు నాటారు. ప్రస్తుతం 1200 మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. విద్యార్థులు నిత్యం నీరు పోయడంతో పాటు ప్రతి శుక్రవారం కలుపు తొలగించి సంరక్షిస్తున్నారు.

గోడలు పాఠాలు నేర్పుతాయి: ప్రభుత్వ నిధులను ప్రణాళిక ప్రకారం ఖర్చు చేస్తూ పాఠశాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ఏడాది ఆర్‌ఎంఎస్ నుంచి రూ.50వేలు, ఎస్ఎస్ఏ నుంచి రూ.17 వేలు వచ్చాయి. ఈ నిధులతో పాఠశాల గోడలపై వివిధ రకరాల బొమ్మలను వేయించారు. విద్యార్థులు వేసిన చిత్రాలు, ప్రాజెక్టు పని వంటివి గోడలపై అతికిస్తున్నారు.

దాతల ప్రోత్సాహం: పాఠశాలకు దాతలు ప్రోత్సాహం అందిస్తున్నారు. తెలంగాణ బ్యాంకు గ్రామీణ, రెడ్‌క్రాస్ సొసైటీ విద్యార్థులకు ప్లేట్లు, రాత పుస్తకాలు, టై, బెల్టులు అందజేస్తున్నాయి. గ్రామస్థులు సైతం పాఠశాలకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నారు. చదువుల్లో రాణించిన విద్యార్థులకు వెండి పతకాలు అందిస్తున్నారు.

మంచి విద్య అదించడమే లక్ష్యం : శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు

పాఠశాలకు వచ్చే విద్యార్థులు అందరికీ మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నాం. మా ప్రయత్నానికి స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థులు ప్రోత్సాహం అందిస్తున్నారు.

పాఠశాల గోడలపై వేసిన బొమ్మలు



నిత్య సాధన... ఆరోగ్య రక్షణ


- కరాటేలో రాణిస్తున్న యువకులు, చిన్నారులు
- పాఠశాలలు, పంచాయతీల వద్ద శిక్షణ
- పల్లెల్లో పెరుగుతున్న ఆసక్తి



గెలుపొందిన వారికి బహుమతుల అందజేత

న్యూస్‌టుడే, పెద్దేముల్:

కరాటే ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితం. నేడు పల్లెల్లోనూ ఈ విద్యపై మక్కువ పెరిగింది. పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల ఆవరణలు శిక్షణ కేంద్రాలుగా మారుతున్నాయి. యువకులకు ఈ విద్య ఉపాధి కల్పిస్తోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో పలువురికి కరాటే శిక్షణ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తల్లిదండ్రులు సైతం తమ చిన్నారులకు కరాటే నేర్పించాలన్న ఆసక్తిని కనబరుస్తున్నారు. నిత్య సాధన చేయడంతో ఆరోగ్యం బాగుండటంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఈ విద్యకు మంచి ఆదరణ ఉందని శిక్షకులు పేర్కొంటున్నారు. ఒలింపిక్స్‌లోనూ కరాటేలో ప్రత్యేక గుర్తింపు ఉండటంతో చాలా మంది నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారంటున్నారు. కరాటేతో ఆత్మ రక్షణతో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చనే భావన ఇటీవల చాలా మందిలో కనిపిస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 'జిల్లాలో కరాటే శిక్షణ, పోటీలు, బహుమతులు అందుకున్న చిన్నారులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



చలిని సైతం లెక్క చేయకుండా


జిల్లాలో 9-10 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదువతున్నా ఉదయాన్నే యువతరం కరాటే సాధనలో మునిగిపోతోంది. పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు మంబాపూర్, జనగాం, తట్టేపల్లి, అడ్కిచర్ల, ఇందూరు, కందనెల్లి తదితర గ్రామాల్లో నిత్యం శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. నెలకు కొంత రుసుం తీసుకుని యువకులు ఆసక్తి గల వారికి తర్ఫీదు ఇస్తున్నారు. వివిధ రకాల పోటీల్లో పాల్గొనే విధంగా ఈ శిక్షణ సాగుతోంది. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన వారికి జ్ఞాపికలు, బెల్టులను ప్రధానం చేస్తున్నారు. ఇలా శిక్షణ పొందిన వారు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు.

ప్రత్యేక ప్రదర్శనలు

నెలల తరబడి సాధన చేసిన చిన్నారులు వివిధ విభాగాల్లో పాఠశాల స్థాయిలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ప్రధానంగా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సం సందర్భంలో చిన్నారులు తమ ప్రతిభను చాటుతున్నారు. తమ ప్రదర్శనలతో మన్ననలు పొందుతున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఔరా అనిపిస్తున్నారు. బాలికలు కరాటేపై అమిత ఆసక్తిని కనబరుస్తున్నారు. ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం అన్న భావన వారిలో నెలకొంది.



చిన్నారుల ప్రదర్శన



ఆత్మరక్షణలో భాగంగా

పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తున్నాం: గోపాల్, బ్లాక్‌బెల్ట్, జాతీయస్థాయి క్రీడాకారుడు

ప్రతి రోజు 30 మందికి కరాటే శిక్షణ ఇస్తున్నా. స్థాయిని బట్టి గుర్తింపు లభిస్తుంది. ప్రతిభ ఆదారంగా బెల్టులు ఇస్తారు. ఇటీవల జాతీయ స్థాయి పోటీలో రాణించా. నగరంలో నాకు బ్లాక్ బెల్టులో నేషనల్ రేపీ అవార్డు రావడం వచ్చింది. ఇప్పుడిప్పుడే పల్లెల్లో కరాటేపై ఆసక్తి పెరుగుతోంది. మండలంలోని అన్ని గ్రామాల్లో శిక్షణ ఇస్తాం.



మహా నగరంలో.. పల్లె సుగంధం

15ఏళ్లుగా కూరగాయలు కొనని కుటుంబం ● భవనంపై పెంచిన వనం

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే

ప్రకృతి అందాలు.. పక్షుల కిలకిలరావాలు.. సహజ సిద్ధంగా చెట్లపైనే పండిన పండ్లు.. ఇదంతా ఎక్కడో పల్లెటూరి ముచ్చట అనుకోకండి. కాంక్రీట్ అరణ్యంలా మారిన మన నగర నడిబొడ్డులోని విశేషాలే. పైగా ఒక్క భవనంపైన. ఇంటిపైన 15వందల గజాల స్థలాన్ని సృష్టించుకుని ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పంట పండిస్తున్నారు. మీరూ మీ భవనాన్ని ప్రకృతి నిలయంగా తీర్చిదిద్దాలనుకుంటే కల్యాణ్‌నగర్-1లోని ప్రకృతి ప్రేమికుడు వి.రామరాజు ఇంటికెళ్లాల్సిందే.!

వెంగళరావునగర్ డివిజన్ కల్యాణ్‌నగర్-1 కాలనీ నివాసి రామరాజు 18 ఏళ్లగా తన ఇంటిపైన రకరకాల అలంకార మొక్కలు, కూరగాయలు, పండ్ల చెట్లు పెంచుతున్నారు. దీంతో పక్షుల రాకమొదలైంది. వాటికీ ఆశ్రయం కల్పిస్తూ.. తన ఇంటి ప్రాంగణలో జంతువులనూ పెంచుతున్నారు. ఆ ఇంటి పరిసరాల్లోకి వెళ్లగానే నిజంగా పల్లెటూరికి వచ్చామా అనే అనుభూతి కలుగుతోంది. రామరాజుకు చిన్నతనం నుంచే పక్షులన్నా, మొక్కల పెంపకమన్నా ఎంతో మక్కువ. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న రోజుల్లో అనేక ప్రదేశాల నుంచి రకరకాల మొక్కలను సేకరించారు. రామరాజు సతీమణి స్వర్ణకుమారితో కలిసి అపురూపంగా పెంచుకుంటున్నారు. 15ఏళ్లుగా బయటి మార్కెట్లలో ఒక్క కూరగాయ కూడా కొనకుండా భవనంపై ఉన్న తోట నుంచి అవసరాలు తీర్చుకుంటున్నారు.

వందల మొక్కలు..

350 కుండీల్లో ఔషధ, పండ్ల , కూరగాయలు, ఆకు కూరల మొక్కలు పెంచుతున్నారు. ఇప్పుడు కొన్ని చెట్లుగా మారాయి. భవనంపైనే పెరిగి కాయలు కాసి. . చెట్టుపైనే పండ్లు పండుతున్నాయి. మునగ, బొప్పాయి, కరివేప, మర్రి, జువ్వి, రావి వంటివి ఓ మోస్తారు చెట్లలా మారాయి. భవనం దెబ్బతినకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎక్కువ శాతం మొక్కలు, చెట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుండీల్లోనే పెట్టారు. నక్షత్రతాబేళ్లు, నత్తలు, చాపలు వీరింట్లో ఉన్నాయి. పిచుకలు, పావురాలు, రామచిలుకలు సహజంగా ఏర్పాటు చేసుకున్న గూళ్లలో దర్శనమిస్తాయి.

మీరూ చేస్తారా.. జాగ్రత్తలు ఇవి

● ఇంటిపై మొక్కలు పెంచినా స్లాబ్‌కి ఎలాంటి సమస్య ఉండదు. ● రామరాజు మొక్కలకు సాయంత్రం నీళ్లు పోస్తారు. భవనంలోకి ఇంక కుండా స్లాబ్‌ను వాటర్ ప్రూఫింగ్ చేయించారు. 17 ఏళ్ల నుంచి ఎక్కడా లీకేజి సమస్య రాలేదు. ● నివాస భవనాల పైకప్పు ఒక చదరపు అడుగుకి 200 కిలోల బరువునైనా తట్టుకునేలా రూపొందిస్తారు. మనం పెంచే మొక్కలు, వాటి మట్టి అంత బరువు తూగదు. అంతకంటే పెద్దఎత్తున కూడా నేరుగా స్లాబ్‌పైనే మట్టిపోసి సాగు చేయవచ్చు కానీ.. ఇంజినీర్ సూచనలు తీసుకోవాలి.

సారవంతమైన మట్టి

సాధారణ మట్టి వల్ల మొక్క అనుకున్నంతగా ప్రతిఫలం ఇవ్వదు. అందుకే ప్రత్యేకంగా మట్టి తయారు చేస్తారు. రామరాజు మూడు మిశ్రమాలతో తనే మట్టి తయారు చేసుకుంటారు. మామూలు మట్టిని కుండీల్లో పోస్తే గట్టిపడుతుంది. దాంతో మొక్కలు పెరగకపోగా చనిపోతాయి. అందుకని మట్టిలో వర్మికంపోస్ట్, పశువుల ఎరువు, కొబ్బరి పీచు మిశ్రమాలు సమభాగంలో కలిపుతారు. మట్టిగుళ్లగా ఉంటుంది. మొక్కల వేళ్లు సులువుగా లోపలికి వెళ్తాయి. కొబ్బరి పీచు లేకపోతే ఇసుకనైనా కలపవచ్చు.





ఇప్పటి వరకు కూరగాయలు కొనలేదు

తమ ఇంటిపై ఆకుకూరలు, కూరగాయలు పెంపకం మొదలు పెట్టిన తరువాత బయట మార్కెట్‌లో కూరగాయలు కొనటం పూర్తిగా మానేశాం. ప్లాస్టిక్, మట్టి, సిమెంట్, కవర్స్‌తో కూడిన చిన్నా, పెద్దా కుండీలున్నాయి. అన్నీ సహజసిద్ధమైన ఎరువులతోనే పండిస్తాం. పండిన కూరగాయులు తమ ఇంటి అవసరాలకు పోగా మిగిలినవి కాలనీలో స్నేహితులకు ఇస్తుంటాం. ఆసక్తి, ఓపిక ఉంటే ప్రతి ఒక్కరు తమ నివాసాల్లో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలు, ఆకుకూరలు పండించుకోవచ్చు.

– రామరాజు, ప్రకృతి ప్రేమికుడు

రైతు సేవలో ..

ఉద్యోగ విరమణ తర్వాత రామరాజు కిసాన్ ఫోరంలో సభ్యులుగా ఉంటూ వివిధ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మరో సంస్థ ద్వారా సొంతూరు భీమవరం సమీప గ్రామాల్లో వ్యవసాయ అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధిపై సదస్సులు నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం ఇంటి వద్దే 'అక్షర వికాసం' పేరుతో పేద పిల్లలకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు. పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందిస్తున్నారు. గతేడాది కిసాన్ దివస్ రోజున రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానశాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి నుంచి అవార్డు అందుకున్నారు.



'ఘనంగా' వద్దు.. మనంగానే బతుకుదాం

● **వృథా ఖర్చులతో ఆర్థికంగా చితికిపోతున్న కుటుంబాలు**

● **మహిళా చైతన్యంతోనే సమస్యలకు పరిష్కారం**

● **పొదుపు పాఠానికి సిద్ధమైన బల్దియా**

ఈనాడు, హైదరాబాద్: అప్పుల బాధలు చుట్టుముట్టేందుకు వృథా ఖర్చులే కారణం. వాటిని అదుపులో ఉంచుకుంటే అప్పు చేయాల్సిన అవసరం రాదు. అధిక వడ్డీల సమస్య ఉండదు. సంపాదించిన మొత్తాన్ని వడ్డీ వ్యాపారులకు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడదు. ఇదే పాఠాన్ని పొదుపు సంఘాల మహిళలకు వివరించి వారు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు జీహెచ్‌ఎంసీ నడుం బిగించింది. గ్రేటర్‌లోని నాలుగు లక్షలకుపైగా ఉన్న డ్వాక్రా మహిళల్లో అవగాహన తీసుకొస్తామని కమిషనర్ డాక్టర్.బి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆర్థిక వృద్ధిలో పేదల పాత్ర పెంచేలా బల్దియా ఆధ్వర్యంలోని పట్టణ సామాజికాభివృద్ధి విభాగం పనిచేస్తుందన్నారు.

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ(జీహెచ్‌ఎంసీ) పరిధిలోని డ్వాక్రా సంఘాలు సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటారు. కాలనీ అభివృద్ధి కార్యక్రమాల నుంచి పేద మహిళలకు పొదుపు సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం, బ్యాంకు రుణాలకు చేయూతనివ్వడం, బతుకమ్మ ఉత్సవాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, నాలాల పరిరక్షణ తదితర కార్యక్రమాల్లో ఆయా సంఘాలు కీలంగా పనిచేస్తున్నాయి. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేయడంపై సుమారు 5 వేల మంది మహిళలు ఇంటింటికి తిరిగి గృహిణులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు రుణాలను సైతం 95శాతం మంది సమయానికి చెల్లిస్తున్నారని జీహెచ్‌ఎంసీ చెబుతోంది. అయినప్పటికీ ఇంకా పలు కుటుంబాలు పేదరికంతో బాధపడుతున్నాయని కమిషనర్ జనార్దన్ రెడ్డి తెలిపారు. "వివాహం, ఒడిబియ్యం, పదహారు రోజుల పండగ, శ్రీమంతం, పుట్టినరోజు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, చెవులు కుట్టడం, ఓణీల పండగ, పట్టుపంచెల పండగ" ఇలా అనేక రకాల వేడుకలతోపాటు మధ్యమధ్యలో వచ్చే పండగలకు తెలంగాణ ప్రజలు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తారు. ఆయా ఉత్సవాలను ఘనంగా చేయడం వారి గౌరవానికి ప్రతీకగా భావిస్తారు. డబ్బులేకపోతే అప్పు చేసి మరీ ఖర్చు చేస్తారు. తక్కువ సంపాదన ఉండి, అధిక వడ్డీతో అప్పు తీసుకొచ్చినోళ్లు ఆర్థికంగా చితికిపోతున్నారు. నెల జీతం కిస్తీలకు సరిపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేక పిల్లల్ని పనులకు పంపిస్తున్నారు. అయినా అప్పులు తీరవు. వాటిని తీర్చేందుకు మరో చోట అప్పు చేస్తారు. ఇలా అప్పులమీద, అప్పులతో కుటుంబాలు వీధినపడుతున్నాయి. పట్టణ సామాజికాభివృద్ధి విభాగం జరిపిన అనధికార సర్వేలో ఇలాంటి అనేక విషయాలు స్పష్టమయ్యాయి." అని జనార్దన్‌రెడ్డి పేదల స్థితిగతులపై 'ఈనాడు'కు వివరించారు.

యువతకు గుదిబండ కాకూడదు..: *ఘనంగా వేడుకలు నిర్వహించుకోవడంకన్నా.. అప్పుల్లేకుండా కుటుంబాన్ని నడిపించడం ముఖ్యమనే సందేశాన్ని డ్వాక్రా సంఘాలకు వివరించేందుకు జీహెచ్‌ఎంసీ ప్రణాళిక రచించింది. టీఎల్‌ఎఫ్(టౌన్ లెవల్ ఫెడరేషన్), సీఎల్‌ఎఫ్(కమ్యూనిటీ లెవల్ ఫెడరేషన్)ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. అప్పులు తీర్చలేక పెద్దలు ఆత్మహత్య చేసుకుంటే.. పిల్లలు వాటిని తీర్చలేక అవస్థలు పడుతున్నారనే సందేశాన్ని నిజజీవిత ఉదాహరణలతో వివరిస్తామన్నారు. జాబ్‌మేళా, ఇతరత్రా కార్యక్రమాల్లో కొలువుల కోసం దరఖాస్తు చేసుకుంటున్న యువతలో అలాంటి వాతావరణం నుంచి వచ్చినవారు ఎక్కువగా ఉంటున్నారన్నారు. తల్లిదండ్రుల తప్పిదాలు నేటి తరానికి గుదిబండ కాకూడదని కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్, మహారాష్ట్రల్లోనూ ఆయా ప్రభుత్వాలు ఇదే తరహా ప్రాజెక్టును అమలు చేసి మంచి విజయాలు నమోదు చేశాయి.*

అవకాశాన్ని చేజారనివ్వం!

● **ఓయూ ప్రతిష్ఠ కాపాడతామంటున్న విద్యార్థులు**

● **'సైన్స్ కాంగ్రెస్'పై న్యాయపోరాటం**

ఈనాడు, హైదరాబాద్: ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సదస్సు నిర్వహించే బాధ్యత చేజారడం పట్ల పలు విద్యార్థి సంఘాలు ఆవేదనతో ఉన్నాయి. గతంలో ఎన్నడూ ఇలాంటి అనుభవం ఎదురుకాలేదని చెబుతున్నారు. వాస్తవానికి ఈనెల 3వ తేదీ నుంచి 7వరకు కార్యక్రమం జరగాల్సి ఉంది. సైన్స్ కాంగ్రెస్‌కు ఓయూ ఆతిథ్యం ఇచ్చి ఉంటే దాదాపు రూ.200 కోట్ల వరకు నిధులు సమకూరేవి. వివిధ రకాల ఏర్పాట్ల నిమిత్తం విశ్వవిద్యాలయం ఇప్పటికే సుమారు రూ.5-10 కోట్ల వరకు వెచ్చించింది. సదస్సు నేపథ్యంలో పలు పరీక్షలనూ వాయిదా వేసింది. వసతిగృహాలను ఖాళీ చేయించి మరమ్మతులు చేయించింది. విద్యార్థులు పలు ప్రాజెక్టులను సిద్ధం చేసుకున్నారు. అధ్యాపకులూ సన్నద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఓయూలో తప్పించి మణిపూర్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడంతో ఇప్పుడు వీరంతా నిరాశకు గురయ్యారు.

ఇప్పటికే చేసిన ఖర్చు సంగతో.. ఓయూలో పీజీ విద్యార్థి మురళి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సంఘటన దరిమిలా జరిగిన ఆందోళనలు ప్రస్తుతం సద్దుమణిగాయి. ఇక కొన్ని రోజులుగా సమ్మెలు చేస్తున్న ఉద్యోగులూ విరమించారు. అయినా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్(ఇస్కా) వారు సదస్సు అవకాశాన్ని ఉస్మానియాకు కల్పించకపోవడం పట్ల కొందరు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా చేసిన ఖర్చుల విషయంపై ఇస్కా భరోసా ఇవ్వకపోవడం ఓయూ అధికారులను ఆగ్రహానికి గురిచేసింది. విద్యార్థులూ ఆవేదనలో ఉన్నారు. ఈ విషయంలో పరిశోధక విద్యార్థులు సోమగాని కిరణ్‌కుమార్, పసుపుల విజయ్ కుమార్‌లు హైకోర్టును ఆశ్రయించారు. సదస్సుకి సంబంధించి ఆధారాలు సమర్పించాలని, తదుపరి విచారణను జనవరి 23కి కోర్టు వాయిదా వేసింది.


ఆధారాలు సేకరించే పనిలో..: వందేళ్లు పూర్తి చేసుకున్న అరుదైన విశ్వవిద్యాలయాల్లో ఉస్మానియా ఒకటి. శతాబ్ది ఉత్సవాల తరుణంలోనే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించే అరుదైన అవకాశం దక్కింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత దక్కిన ఈ అవకాశం ఇప్పుడు చేజారిపోవడం ఉస్మానియా ప్రతిష్ఠపైన, తదుపరి జరిగే కార్యక్రమాలపైనా పడుతుందని విద్యార్థులు అంటున్నారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని వివరిస్తున్నారు. సదస్సుకి సంబంధించి హైకోర్టు అడిగిన ఆధారాలు సేకరించే పనిలో విద్యార్థులు నిమగ్నమయ్యారు. మణిపూర్‌తో పోల్చితే అన్నింటిలో మెరుగ్గా ఉన్న ఉస్మానియాకు అవకాశం ఇవ్వాలని.. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

107 పోయె.. 3 రోజులు వచ్చే!

చకచకా పాస్‌పోర్టు ● సాంకేతికతతో తక్షణం పోలీస్ విచారణ పూర్తి

పెరుగుతున్న దరఖాస్తులు

2014లో హైదరాబాద్‌లో 1,09,975, సైబరాబాద్‌లో 1,03,488 దరఖాస్తుల విచారణ పూర్తి చేశారు. తర్వాతి ఏడాది నుంచి పాస్‌పోర్టుల జారీ మరింత ఊపందుకుంది. 2017లో మూడు కమిషనరేట్ల పరిధిలో 2.76లక్షల దరఖాస్తుల విచారణ పూర్తయింది.



ఈనాడు, హైదరాబాద్

సాధారణంగా పాస్‌పోర్టు ప్రక్రియ పేరెత్తగానే అబ్బో! చాలా కష్టం.. పోలీసు విచారణ పూర్తయి అది చేతికి రావాలంటే నెలలు కరగాల్సిందే! అన్న అభిప్రాయం ఉండేది. కనీసం నెలన్నర పాటు ఆశ వదులుకోవాల్సి వచ్చేది. రాజధాని పోలీసులు ఎప్పుడైతే ఆ ప్రక్రియను సులభతరం చేశారో దరఖాస్తుదారులే అబ్బురపోయే రీతిలో పరిస్థితి మారిపోయింది. పాస్‌పోర్టు జారీలో కీలకమైన పోలీస్ విచారణ ప్రక్రియను కేవలం మూడు నుంచి నాలుగు రోజుల్లో పూర్తి చేస్తున్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని చేతిలో ట్యాబ్‌లను పట్టుకొని విచారణను వేగవంతం చేయగలిగారు. గత ఏడాది ఏకంగా 2.76లక్షల దరఖాస్తుల విచారణను పూర్తి చేసి ప్రశంసలందుకున్నారు.

గతయేడాది 2.76లక్షల దరఖాస్తులకు మోక్షం

సైబరాబాద్‌లో బీజం

ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ పోలీసులు 4 రోజుల సమయమే తీసుకుంటున్నారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో అయితే మరో రోజు తక్కువే. విచారణ చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి హ్యాండ్ హెల్డ్ డివైజ్(పామ్‌టాప్)లు ఇవ్వడంతో పని సులువైంది. ఉమ్మడి సైబరాబాద్ కమిషనరేట్‌లో 2015లోనే అప్పటి కమిషనర్ సీవీ ఆనంద్ కృషితో ఇది సాధ్యమైంది. అప్పట్లో విచారణ సగటు సమయం 13 రోజులుగా ఉండగా మూడు రోజులకే తగ్గించే దిశగా ఆనంద్ చర్యలు తీసుకున్నారు. ఎస్బీ సిబ్బందికి పామ్‌టాప్‌లు అందజేశారు. 'వెరిఫాస్ట్' విధానంగా దీనికి నామకరణం చేశారు. దీంతో ఆశాజనక ఫలితాలు కనిపించాయి. హైదరాబాద్ కమిషనరేట్‌లోనూ ఇదే తరహా విచారణ ప్రక్రియను ప్రారంభించారు. ఇది కేంద్ర హోంశాఖ అధికారుల దృష్టిని ఆకర్షించింది. అప్పటి ప్రధాన పాస్‌పోర్టు అధికారి ముక్తేశ్ పర్దేశీ సీవీ ఆనంద్‌తో భేటీ అయ్యారు. దేశమంతటా ఈ ప్రక్రియను అమలు చేసేలా అప్పటి నుంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతం పాస్‌పోర్టు జారీకి పోలీస్ విచారణ ప్రక్రియను పూర్తిచేస్తున్న సగటు రోజులు 21. ఒకప్పుడు ఇది 107 రోజులుగా ఉండేది. ఇప్పుడు మరింతగా కుదించి 3 రోజులకే పూర్తిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

పారదర్శకతకు పెద్దపీట..

ఈ వేగిరం వల్ల దరఖాస్తుదారులకు సమయం కలిసిరావడంతో పాటు మరో అంశంలోనూ లాభించింది. ఒకప్పుడు విచారణకు వచ్చే సిబ్బందికి దరఖాస్తుదారు రూ.500-2000 వరకు ముట్టచెప్పాల్సి వచ్చేది. ఇదంతా అనధికారికమే అయినా ఇవ్వకపోతే ఎక్కడ కొర్రీలు పెడతారో అనే భయంతో ఉండేవారు. వెరిఫాస్ట్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో 'సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్లు' (పౌర అభిప్రాయ సేకరణ కేంద్రాలు) అందుబాటులోకి వచ్చాయి. వీటి సిబ్బంది ఎక్కువగా ఎస్బీ దరఖాస్తుల విచారణపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ చేసి విచారణ సిబ్బంది డబ్బులేమైనా అడిగారా? అని ఆరా తీస్తున్నారు. దీని వల్ల ఎస్బీ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతోపాటు దరఖాస్తుదారులకూ కలిసివస్తోంది.

2017లో ఇలా	కమిషనరేట్ ఎస్బీ సిబ్బంది విచారించిన పాస్‌పోర్టు దరఖాస్తులు	హైదరాబాద్	సైబరాబాద్	రాచకొండ
		1.35లక్షలు	66,624	74,261



శివారులో 'గుట్కా'యనం!

● పొరుగు రాష్ట్రాల నుంచి రూ.కోట్లలో దిగుమతి
● నిఘా ఉంచినప్పుడే చిక్కుతున్న అక్రమార్కులు

ఈనాడు, హైదరాబాద్

శివారు ప్రాంతాల మీదుగా గుట్కా అక్రమ రవాణా దందా యథేచ్ఛగా సాగిపోతోంది. పోలీసులు నిఘా ఉంచి పట్టుకున్న కొన్ని సందర్భాల్లోనే అక్రమార్కుల బండారం బయట పడుతోంది. లేదంటే దొంగ దందా మూడు లారీలు.. ఆరు గుట్కా సంచులుగా ఉరుకులు పెడుతోంది. పొరుగు రాష్ట్రాల్లోనూ నిషేధం అమల్లో ఉన్నా నిఘా పటిష్ఠంగా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకొని రూ.కోట్ల విలువైన సరకును ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. లారీల్లో సరకుల మాటున గుట్కా సంచుల్ని దొంగచాటుగా తీసుకొస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. కొందరైతే ఏకంగా శివార్లలో అడ్డాలు ఏర్పాటు చేసుకొని మరీ దందా నిర్వహిస్తున్న సంగతి ఇటీవల వెలుగు చూసింది. తాజాగా రెండు రోజుల క్రితం రూ.1.4 కోట్ల విలువైన సరకును శంషాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకోవడం చర్చనీయాంశమైంది.

రెండు మూడింతల కిరాయి

సాధారణంగా లారీల డ్రైవర్లు తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల నుంచి టమాటాలు, ఇతర కూరగాయల్ని మహారాష్ట్ర, కర్ణాటకలకు ఎగుమతి చేస్తుంటారు. తిరిగి వచ్చేటప్పుడు ఖాళీగా రావడం ఎందుకనుకొని ఇలా గుట్కా సంచుల్ని, గుట్కా తయారీకి వినియోగించే ముడిసామగ్రి తీసుకొస్తున్నారు. కొందరు డ్రైవర్లు యజమానుల ఒత్తిడి మేరకు ఈ దందా చేస్తుండగా.. మరికొందరు తమంతట తాముగా ఈ అడ్డదారిని ఎంచుకుంటున్నారు. తిరుగు ప్రయాణంలో సాధారణంగా ఇచ్చే కిరాయికి అదనంగా రెట్టింపు లేదంటే మూడింతలు వస్తుండటంతో మొగ్గు చూపుతున్నారు. ఒక్కో లారీ గుట్కాను రహస్యంగా దిగుమతి చేస్తే రూ.30-50 లక్షలు గిట్టుబాటు అవుతుండటంతో అక్రమార్కులు ఈ అడ్డగోలు సంపాదనకు రుచిమరిగారు. ఆ మధ్య మొయినాబాద్‌లో ఒకే లారీ కొన్ని రోజుల వ్యవధిలోనే రెండుసార్లు చిక్కడాన్ని బట్టి అక్రమార్కులు ఎలా తెగించారో అర్థం చేసుకోవచ్చు. తరచూ లారీల లోడులను తీసుకొస్తున్న కొందరు వికారాబాద్‌లో ఓ అడ్డాను ఏర్పాటు చేసుకొని దందా సాగించారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి తీసుకొచ్చిన గుట్కాను తొలుత ఆ అడ్డాలో డంప్ చేయడం... తర్వాత కావాల్సిన ప్రాంతాలకు తరలించడం పరిపాటైంది. శంషాబాద్ ఎస్వోటీ పోలీసులు నిఘా ఉంచడంతో గత ఆదివారం రూ.కోటిన్నర విలువైన గుట్కా చిక్కింది. టమాటా లోడు లారీని కర్ణాటక తీసుకెళ్లిన డ్రైవర్ తిరిగి వచ్చేటప్పుడు ఈ సరకును తీసుకొచ్చాడు. పైన టమాటాలను ఉంచి లోపల గుట్కా దాచాడు. ఎస్వోటీ పోలీసులు ఈ అక్రమాన్ని వెలుగులోకి తీసుకురాగలిగారు.

గుట్కాకూ 'కోలార్'

కర్ణాటక, మహారాష్ట్రల్లో ఏ గోదాముల్లో గుట్కాను తయారు చేస్తున్నారు? నిల్వ ఉంచుతారు? అనేది ఇక్కడి లారీల డ్రైవర్లకు తెలియనివ్వడం లేదు. గుట్కా కావాలనుకుని అక్కడి ముఠాల్ని చరవాణిలో సంప్రదిస్తే చాలు గుట్టుగా దందా చక్కబెట్టేస్తుంటారు. ఇటీవల పోలీసుల నిఘాకు చిక్కిన లారీల డ్రైవర్లను విచారిస్తే కర్ణాటకలోని కోలార్ పరిసరాల్లో నుంచి గుట్కా తీసుకొచ్చినట్లు తేలింది. అక్కడి రహస్య స్థావరాల గురించి మాత్రం ఇక్కడి లారీ డ్రైవర్ల దగ్గర నుంచి సమాచారం లభించడం లేదని ఓ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. లారీలు కోలార్ శివారుల్లోకి వెళ్లాక అక్కడి ముఠాలకు సంబంధించిన వ్యక్తులే వాటిని స్వాధీనం చేసుకుంటున్నారు. అనంతరం రహస్య స్థావరాల దగ్గరకు తీసుకెళ్లి గుట్కా లోడుతో తీసుకొచ్చి తిరిగి ఊరి బయటే ఇక్కడి డ్రైవర్లకు అప్పగిస్తుంటారు. ఒకవేళ ఇక్కడి లారీ చిక్కినా తమ ఆనుపానులు తెలియకుండా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కో లారీ లోడు సరకును పోలీసులకు చిక్కకుండా గమ్యస్థానం చేర్చగలిగితే దాదాపు రూ.అరకోటి వరకు గిట్టుబాటు అవుతుండటంతో వ్యాపారులు తెగించేస్తున్నారు. అక్కడ రూ.5కు లభించే గుట్కా సాచెట్లను ఇక్కడ రెట్టింపు/మూడింతల ధరకు విక్రయిస్తుండటంతో అక్రమార్కులు మొగ్గు చూపుతున్నారు.

కాబట్టీ.. ఆడాలి కబడ్డీ!

కూతతో ఊపిరికి ఊతం

కొవ్వు కరిగి.. కండ పెరిగే వ్యాయామం



ఈనాడు – హైదరాబాద్

కబడ్డీ కూత పెడితే.. ఊపిరికి ఊతమిచ్చినట్లే అని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు. తెలుగువారి రాష్ట్ర క్రీడ అయిన కబడ్డీ ఎన్నో ఆటలకంటే భిన్నమైనది. ఇన్నాళ్లు కూతకే సమయం విధించినా.. కూత ప్రారంభించినప్పుడు గుండె నిండా ఊపిరి పీల్చుకొని ప్రత్యర్థిని తాకి.. ఒక పాయింట్ తీసుకువచ్చే ఈ క్రీడలో ప్రత్యర్థి ఎత్తులను చిత్తు చేసి విజయం సాధించే క్రమంలో అటు బుద్ధి కుశలత, ఇటు శారీరక సామర్థ్యం ఒకేసారి సమకూరుతుంది. గ్రామీణ క్రీడగా పేరుగాంచి ఇప్పుడు ప్రోకబడ్డీగా మారి.. ఐపీఎల్‌తో పోటీపడి.. క్రికెట్‌కంటే ఎక్కువ పేరు సంపాదించిన క్రీడగా గుర్తింపు పొందుతోంది. యోగా, కుస్తీ, తాడు ఆటల సమ్మిళిత రూపమే కబడ్డీ అని కోచ్ చంద్రమోహన్ చెబుతున్నారు. ఈ ఆటలో పరిగెత్తడం, దూకటం ఎదుటి వారిని ఏమార్చి తప్పించుకోవడం రెప్పపాటులో వ్యూహాన్ని మార్చే నేర్పు ఉన్న ఆటగా ప్రసిద్ధి చెందింది.

శారీరక దారుఢ్యం..

కబడ్డీ ఆడాలంటే బోలెడంత ఉత్సాహం, శక్తి కావాలి. ఎదుటివారిని సవాలు చేయడంతో పాటు అందుకు తగిన రీతిలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సి ఆట ఇది. కుస్తీ మాదిరిగానే ప్రత్యర్థిని ఒడుపుగా పట్టుకుని లాగడంతోబాటు అవసరమైతే ప్రత్యర్థుల పట్టును ఒడుపుగా వదిలించుకుని పోవాలి. ఈ ఆటలో కూత పెట్టడంతో ఊపిరితిత్తులకు ప్రాణం పోసినట్లవుతుందని డా.సుభాష్ తెలిపారు. ఊపిరి బిగబట్టడం.. గట్టిగా ఊపిరి పీల్చుకొని కూత మొదలుపెట్టడం ఇలా శరీరానికి కావాల్సిన వ్యాయామాలన్నీ తోడవుతాయి.

ఆలోచన.. ఆచరణ ఒకేసారి..

ఈ ఆటలో వేగం ఉంటుంది. పదునైన వ్యూహాన్ని ఆలోచించి.. ఆ క్షణంలోనే అమలు చేసే వేగం ఉండాలి. ఓవైపు ఊపిరి మీద దృష్టి సారించి కూతను కొనసాగిస్తూనే ప్రత్యర్థుల వ్యూహాన్ని గుర్తించి తగిన రీతిలో నిర్ణయం తీసుకోవాలి. వేగంగా తిరగటం వల్ల కండరాల మధ్య చక్కని సమన్వయం మెరుగుపడుతుంది. రెప్పపాటు కాలంలో కదులుతున్న దిశను మార్చటాన్నే లాఘవం అంటారు. ప్రత్యర్థుల నుంచి తప్పించుకు పోవడంతోపాటు వారిని కంగారు పెట్టి తుద్రుమనే క్రమంలో ఆటగాడు ఎక్కువ వేగంతో ఊహించని దిశగా కదులుతాడు. భంగిమ మార్చినప్పుడల్లా ఆ ప్రభావం తుంటి, మోకాలు, వెన్నుపూస, భుజాలు, మెడ తదితర భాగాల మీద ఉంటుంది. ఆటగాళ్ల మధ్య చక్కని సమన్వయం, చివరి వరకూ తమ పట్టును నిలుపుకొనేందుకు కావల్సిన సమతుల్యత రెండూ ఆట విజయంలో కీలకపాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఆటగాళ్లకు నాయకత్వ లక్షణాలతోపాటు క్లిష్టమైన సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలనే అంశంపై స్పష్టత వస్తుంది.



నిర్ణయాలు తీసుకోవడం అలవడుతుంది..

కూతకు వెళ్లిన ఆటగాడు 20 నుంచి 30 సెకన్లలో తిరిగి ఏదో ఒక ఫలితంగా తిరిగి రావాల్సి ఉంటుంది. అంటే క్షణ కాలంలో నిర్ణయం తీసుకోవాలి. దీంతో నిర్ణయం తీసుకునే వెసులుబాటు లభిస్తుంది. ఓవైపు ప్రత్యర్థిని తన చర్యలతో నిలువరిస్తూనే మరోవైపు ఏడుగురిని ఎదుర్కోవాలంటే ధైర్యం, నేర్పు, తగినంత శారీరక సామర్థ్యం కావాలి. అందుకే ఈ ఆటాడేవారికి ఆపత్కాలంలోనూ మేలైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సిద్ధిస్తుంది. కబడ్డీ ఆటతో సగటున 120 నుంచి 160 సార్లు గుండె కొట్టుకోవటం వల్ల ఆట ముగిసే సమయానికి సుమారు 400 నుంచి 700 కేలరీలు ఖర్చవుతాయని ఓ క్రీడా సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది.

ఒకసారి ఆడితే 300 క్యాలరీలు కరుగుతాయి..

కబడ్డీ ఆటపై ఎన్ఐఎన్ శాస్త్రీయ పరిశోధన చేసింది. అరగంటపాటు కబడ్డీ ఆడితే.. 300 క్యాలరీలు కరుగుతాయని ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఓపిగ్గా కూతను కొనసాగిస్తూనే ఎదుటివారిని తాకే అవకాశం కోసం అటూ ఇటూ చక్కర్లు కొట్టాలి. ఆ అంశాల వల్ల కబడ్డీ ఆటగాళ్లకు శ్వాసవేగం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం రెట్టింపై తగినంత ప్రాణవాయువు అందుతుంది. లయబద్ధంగా సాగే కూత ఓరకంగా ప్రాణాయామంతో సమానమైన ఫలితాన్నిస్తుంది. కబడ్డీ ఆడేవారిలో బయటికి కనిపించే అవయవాలతోపాటు అంతర్గత అవయవాల పనితీరూ మెరుగుపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D
3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F
5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <
3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <
5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥
4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D
2) D $ F # A $ L # K % B
3) M $ F @ D @ B # K ★ A
4) D % Q $ F # A @ B @ T
5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap
3) pap map cap 4) map zap nap
5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal
2) people goal happiness
3) successful depends focus
4) goal depends happiness
5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD
3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&
3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

మొగలుల సామ్రాజ్యం

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్ బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

ప్రతిభ

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ. 1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీల్ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోధాబాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రి
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరు 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసినవారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	

హాయ్ బుజ్జీ!!

నేర్చుకుందాం!


ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

honest - ఆనెస్ట్
honor - ఆనర్



కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.


✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.



సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?


కనుక్కోండి!



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





స్కూల్ సవాల్

మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎఎస్‌వీఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట
సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
- ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

రాకంచర్లను పంచాయతీగా మార్చండి

పూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాకంచర్లను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానికులు గురువారం అధికారులకు విన్నవించారు. తిర్మలాపూర్ మాజీ సర్పంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి సూపరింటెండెంట్ వరలక్ష్మికి, జిల్లా పాలనాధికారి కార్యాలయంలో డీఆర్‌వో సంధ్యారాణికి వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తిర్మలాపూర్‌తండా పంచాయతీ పరిధిలో కొనసాగుతుందని చెప్పారు. జనాభా ప్రాతిపదికన కొత్తగా పంచాయతీని ఏర్పాటు చేస్తే మరింతగా అభివృద్ధి సాధించేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో తిరుమలనాథ స్వామి ఆయల కమిటీ ఛైర్మన్ నర్సిములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బీక్యానాయక్ గ్రామ తెరాస మైనార్టీ సెల్ నాయకులు జావెద్, నాయకులు యాదయ్య, మల్లేశం, శివకుమార్, నర్సిములు, రాజు, మహేందర్, సాయన్న తదితరులున్నారు.



డీఆర్‌వోకు వినతిపత్రం ఇస్తున్న రాకంచర్ల గ్రామస్థులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: పైపై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

(SVBC) **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

(ZEE తెలుగు) **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

(maa) **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

(GEMINI) **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

(HBO) **ఉదయం:** 06-00 ది నెక్ట్స్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



ఆనందోత్సాహంలో లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు

విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం

Supported by

ఈనాడు, హైదరాబాద్: విజయ్‌కాంత్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మరో విజయాన్ని నమోదు చేసింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో గురువారం ప్రసాద్ మైదానంలో మ్యాచ్‌లో శ్రేయస్ కళాశాల 14 పరుగుల ఆధిక్యంతో వేద డిగ్రీ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రేయస్ కళాశాల 10 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. విజయ్‌కాంత్ (44; 26 బంతుల్లో 5x4, 3x6), ప్రఫుల్ (27; 17 బంతుల్లో 4x4, 1x6) సత్తాచాటారు. బదులుగా వేద కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 88 పరుగులే చేయగలిగింది. ఖాజా (33; 23 బంతుల్లో 2x4, 3x6), సుకుమార్ (21 నాటౌట్; 12 బంతుల్లో 3x4)ల పోరాటం వృథా అయింది. విజయ్‌కాంత్ (2/10), ప్రఫుల్ (1/13) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచారు. మరో మ్యాచ్‌లో స్ఫూర్తి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు వాకోవర్ లభించింది.

వినోద్, మాధవ్ విజృంభణ: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో శ్రీచైతన్య డిగ్రీ కళాశాల 8 వికెట్ల తేడాతో హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హెచ్‌ఆర్‌డీ కళాశాల 6.4 ఓవర్లలో 13 పరుగులకే కుప్పకూలింది. శ్రీచైతన్య బౌలర్లు వినోద్ (3/0), సాయి మాధవ్ (3/2) విజృంభించారు. అనంతరం శ్రీచైతన్య కళాశాల 2.1 ఓవర్లలో 2 వికెట్లకు 16 పరుగులు చేసింది.

శ్రేయస్ కళాశాల గెలుపు • స్ప్రైట్ ఈసీసీ కప్- 2017

★ **సీనియర్స్:** ★ **స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 60/7 (నిఖిల్ 13, వెంకన్న 2/6, తిలక్ 2/11), **ఏవీఎన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 58/8 (తిలక్ 15, వైభవ్ 3/11, వంశీకృష్ణ 1/6, శ్రీనివాస్ రెడ్డి 1/10), ★ **రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కళాశాల:** 72/4 (సందేశ్ 26 నాటౌట్, మనీష్ 2/7, నిరంజన్ 1/12, మెల్విన్ 1/24), **అరోరా టెక్నాలజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్:** 54/7 (జ్ఞానేశ్వర్ 15, సాయికృష్ణ 13, మహీందర్ 2/6, సందేశ్ 1/6, బంగారునాయుడు 1/5), ★ **విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 106/4 (రూపేశ్ 36 నాటౌట్, రోహన్‌యాదవ్ 23, చైతన్య 20, సాయి తేజ 2/26, దుర్గేష్ 1/14, వంశీ 1/20), **అరోరా డిగ్రీ కళాశాల:** 103/4 (సందీప్‌గౌడ్ 49, అర్జున్ 11, మాధవన్ 11, సాకేత్ సాయిరాం 1/14, రోహన్‌యాదవ్ 1/20, శ్రవణ్ 2/10), ★ **హెచ్‌ఆర్‌డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 13 (వినోద్ 3/0, సాయి మాధవ్ 3/2, ఉస్మాన్ 1/2), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 16/2 (ముస్తఫా 1/11, అఖిల్ 1/5), ★ **సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 75/4 (సాయిచందు 29, నవీన్ 19, ఆమిర్ 1/10, అన్వర్ 1/11), **లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల:** 76/3 (కార్తీక్ 29, మైకెల్ 22, రవిచంద్ర 1/3, సాయిచందు 1/3, నవీన్ 1/14), ★ **శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ:** 105/2 (రాంప్రసాద్ 45, జశ్వంత్ 34, వినీత్ 1/24), **జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్:** 60/9 (వినయ్ 14, వినీత్ 13, జయంత్ 2/9, శ్రీచంద్రుకర్ 2/20, జశ్వంత్ 1/8), ★ **అవంతి కళాశాల:** 61 (పాండు 18, పృథ్వీ 17, సందీప్ 3/8, సాయికుమార్ 2/13, మౌనిక్ 1/2), **శ్రీదత్త ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్:** 64/6 (సతీశ్ 11 నాటౌట్, సందీప్ 10, సాయి పవన్ 2/4, శివ 2/15, పాండు 1/4), ★ **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్:** 72/8 (యశ్వంత్ 25, సాయి 14, సంజయ్ సింహ 2/10, భరత్‌తేజ 2/17, సయ్యద్ అబ్రార్ 1/1), **ప్రభుత్వ సిటీ కళాశాల:** 76/2 (అజహర్ 22, అంబదాస్ 20, అరవింద్ 1/19), ★ **అరోరా ఎస్‌టీఆర్ఏ:** 91/5 (అభిలాష్ 30, సాయి ప్రకాశ్ 15, శ్రీకాంత్ 1/11), **వెస్లీ పీజీ కళాశాల:** 61 (అమన్ 25, రవీందర్ 2/15, శశికుమార్ 2/16, సాయి ప్రకాశ్ 1/4), ★ **శ్రేయస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 102 (విజయ్‌కాంత్ 44, ప్రఫుల్ 27, రోహిత్ 3/4, విశాల్ 2/18, అంజి 2/30), **వేద డిగ్రీ కళాశాల:** 88/7 (ఖాజా 33, సుకుమార్ 21 నాటౌట్, విజయ్‌కాంత్ 2/10, ప్రఫుల్ 1/13), ★ **భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 73/5 (నవీన్ 14, గోపి 13, పవన్ 1/6, సాయిరాజు 1/13), **ఏలియన్స్ డిగ్రీ కళాశాల:** 58/7 (సాయిరాజు 17, సతీశ్ 2/7, నాగశంకర్ 2/5)

మహిళలు చట్టాలను ఉపయోగించుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు త్రిపురాన వెంకటరత్నం

వికారాబాద్, న్యూస్‌టుడే: మహిళలు ఎందులోనూ తక్కువ కాదన్నది గుర్తుంచుకోవాలని, అవకాశాలు అందివస్తే అద్భుతాలు చేసి చూపిస్తామని, పలు రంగాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న మహిళలను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు త్రిపురాన వెంకటరత్నం అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మహిళలు- చట్టాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సును ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల పుణ్యమా అని ఎంతో మంది మహిళలు ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా, సర్పంచులుగా ఎంపికయ్యారని, అయితే ఎంపికైన వారిలో ఎంతమంది స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటున్నారా అనేది పరిశీలిస్తే విస్తుగొల్పే వాస్తవాలు బయట పడ్డాయని చెప్పారు. సతుల బదులుగా పతులే పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలంటే మహిళలకు బదులుగా ఇతర కుటుంబ సభ్యులు ఎవరైనా పాలనలో జోక్యం చేసుకుంటే వారిపై పోలీసు కేసు నమోదు చేయించాల్సిన అవసరం ఉందన్నారు. అవకాశం ఇస్తే నేడు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను కనబర్చి పురుషుల కంటే మెరుగైన పనితీరును కనబరుస్తారని ఎన్నో సందర్భాల్లో రుజువైందని అన్నారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదని అన్నారు. 2013లో నిర్భయ చట్టం, 2011లో పనిచేసే చోట వేధింపులకు గురైతే వేధింపుల నివారణ చట్టం, 2006లో బాల్యవివాహాల నిషేధ చట్టం, 2002లో వివాహ నమోదు చట్టం, 1961లో వరకట్న నిషేధ చట్టం, 1985లో మహిళలకు ఆస్తిలో వాటా తదితర చట్టాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉంటే ఓ రకమైన వేధింపులు, బయటికి వెళ్తే మరో రకమైన వేధింపులు ఎదురవుతున్నాయని, వీటిని ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. మహిళల భద్రత, రక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని వినియోగించుకుంటేనే ఫలితం ఉంటుందని అన్నారు. గిరిజన తండాల్లో పసిపిల్లలను విక్రయిస్తున్నారని, ఎందుకని ఆరా తీస్తే.. పెంచి పెద్ద చేసి కట్నం ఇచ్చి పెళ్లి చేసి పంపించాల్సి వస్తుందని, అంత ఆర్థిక స్థోమత లేనందుకే అమ్ముకుంటున్నామని చాలా తేలికగా సమాధానం చెబుతున్నారన్నారు. బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారమని, వీటిని సమర్థవంతంగా అరికట్టాలని అన్నారు. ఆడపిల్లని తేలితే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

ఆలోచనా విధానంలో మార్పు రావాలి..: ఎమ్మెల్యే సంజీవరావు

ఆడపిల్లల తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పు రావాలని, ఆడపిల్లను గుండెల మీద కుంపటిగా భావించి బాల్య వివాహాలు చేసి బరువు దించుకోవాలని ఆలోచించే తల్లిదండ్రులు ఉన్నంతకాలం బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడదని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. ఆడపిల్లలను మగ పిల్లలతో పాటుగా వివక్ష లేకుండా పెంచాలని చెప్పారు.

మహిళలకు అండగా భరోసా కేంద్రం..: జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ

మహిళలకు అన్ని విధాల అండగా నిలిచి సమస్యలు పరిష్కరించడానికి త్వరలో భరోసా కేంద్రాన్ని రూ.35 లక్షలతో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారిణి అన్నపూర్ణ తెలిపారు. భరోసా కేంద్రంతో అన్ని రకాల మహిళల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 'షీ' బృందాలతో వేధింపులని నియంత్రించగలిగామని చెప్పారు. లైంగిక, అత్యాచార వేధింపులపై ఏమాత్రం జాప్యం లేకుండా ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలపై జరుగుతున్న పలు రకాల నేరాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింసపై ప్రదర్శించిన లఘు చిత్ర ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త పాలనాధికారిణి సంధ్యారాణి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారిణి జ్యోత్స్న, శిశు సంక్షేమశాఖ జిల్లా అధ్యక్షురాలు వీరమణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, వికారాబాద్ డీఎస్పీ శిరీష, హైకోర్టు న్యాయవాది విజేత, ఎంపీపీ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ ముత్తహర్‌షరీఫ్, వ్యవసాయ విపణి అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, తహశీల్దార్ చిన్నఅప్పలనాయుడు, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



హాజరైన మహిళలు

పద్మనాభుడి సన్నిధిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీమణి



స్వామి వారిని దర్శించుకుంటున్న కల్పన

వికారాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్ సతీమణి కల్పన గురువారం అనంతగిరిలోని అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్రను వివరించారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



మాట్లాడుతున్న జంగారెడ్డి

వికారాబాద్ గ్రామీణ: స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.జంగారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవటంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రత్యేకంగా ఆమోదించాలని, ప్రభుత్వం పండ్లతోటల పెంపకానికి తగిన రాయితీలు కల్పించి రైతులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. కార్యక్రమంలో భాస్కర్, అంజయ్య, నర్సింలు, రవి, బుచ్చిరెడ్డి రాములు ఉన్నారు.

10న మండల సర్వసభ్య సమావేశం

బషీరాబాద్, న్యూస్‌టుడే: ఈ నెల 10న బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కరుణ, అజయ్‌ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు కార్యాలయంలోని సమావేశ గదిలో ప్రారంభమవుతుందన్నారు. సమావేశానికి మంత్రి మహేందర్‌రెడ్డి హాజరు కానున్నారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి రావాలని సూచించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

జాతీయ స్థాయిలో కళాకారుడి ప్రతిభ

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు కళాకారుడు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. పట్టణానికి చెందిన నృత్య కళాకారుడు అశోక్ దిల్లీలో గతేడాది డిసెంబరు 29 నుంచి జనవరి 1 2018 వరకు జరిగిన సంస్కృతన్ 2017 జాతీయ స్థాయి నృత్య పోటీల్లో మొదటి స్థానం సాధించారు. పోటీల్లో ఓపెన్ కేటగిరిలో మొదటి స్థానంలో నిలిచారు. దీంతో నిర్వాహకులు అశోక్‌కు ప్రశంసాపత్రం, బహుమతిని అందజేసి అభినందించారు.



సాధించిన బహుమతి, ప్రశంసాపత్రంతో అశోక్

గతుకుల దారికి మోక్షం.!

- రోడ్డు నిర్మాణానికి రూ. 3.04 కోట్లు మంజూరు
- తీరనున్న ప్రజల కష్టాలు

బషీరాబాద్, న్యూస్‌టుడే:

రెండు మండలాలకు చెందిన ప్రజల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. తారు రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రయాణికుల కలలు సాకారం కానున్నాయి. బషీరాబాద్ మండలం జీవన్గీ నుంచి తాండూరు మండలం కరణ్‌కోట్ వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.3.04కోట్ల నిధులను మంజూరు చేసింది. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయి. మండలంలోని జీవన్గీ మీదుగా కరణ్‌కోట్‌కు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల దారి అధ్వానంగా ఉంది. కంకర రోడ్డు వేసినా నల్ల మట్టి కారణంగా కనీసం నడవలేని స్థితికి రోడ్డు తయారయ్యేది. వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉంటుంది. ప్రస్తుతం జీవన్గీ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించడంతో వంతెనకు అటు, ఇటువైపుగా నాలుగు కిలోమీటర్ల దారి నిర్మాణం కోసం ప్రభుత్వ నిధులు కేటాయించింది. బర్కాల నుంచి జీవన్గీ వరకు సిమెంటు దారి, కరన్‌కోట్ శివారు నుంచి జీవన్గీ వరకు తారు రోడ్డు నిర్మాణమైతే రెండు మండలాల ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

రైతులకు తీరనున్న ఇబ్బందులు

జీవన్గీ కాగ్నానది అవతల భాగంలో కరన్‌కోట్ వైపు బషీరాబాద్ మండలానికి చెందిన సుమారు వందల మంది రైతుల భూములు ఉన్నాయి. సరైన రోడ్డు లేని కారణంగా వ్యవసాయ పనులు చేసుకోవడానికి సైతం ఇబ్బంది పడతారు. ప్రజలు తాండూరు వెళ్లాలంటే బషీరాబాద్ మీదుగా వెళ్లాల్సిందే. దీంతో వారికి 27 కిలోమీటర్ల దూరాభారం ఉండేది. రోడ్డు నిర్మాణం జరిగితే కేవలం 17 కిలోమీటర్ల తక్కువ దూరంతో తాండూరుకు చేరుకునే అవకాశం ఉంటుంది. దీంతో ప్రయాణ భారం తగ్గుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఇలా.. రెండు మండలాలకు చెందిన సుమారు 20 గ్రామాల ప్రజలకు ప్రయాణ కష్టాలు తీరనున్నాయి.



జీవన్గీ నుంచి కరణ్‌కోట్ వెళ్లే ప్రధాన దారి

దూరాభారం తగ్గుతుంది

– మాణిక్‌రెడ్డి, విపణి ఉపాధ్యక్షులు జీవన్గీ



రోడ్డు బాగాలేకపోవడంతో జీవన్గీ నుంచి తాండూరు వెళ్లాలంటే బషీరాబాద్ మీదుగా వెళ్తాం. దీంతో పది కిలోమీటర్ల దూరం అదనంగా ప్రయాణించాలి. కరన్‌కోట్ మీదుగా వెళితే దూరాభారం తగ్గుతుంది. అధికారులు రోడ్డు నిర్మాణ పనుల కోసం చొరవ తీసుకోవాలి.

చర్యలు తీసుకుంటాం

– వినోద్, ఏఈ ఆర్‌అండ్‌బీ బషీరాబాద్



జీవన్గీ నుంచి కరన్‌కోట్ శివారు వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.3.04 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటాం. టెండరు ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

బషీరాబాద్, న్యూస్‌టుడే:

సమస్య: తాండూరు పట్టణంలోని శాంతినగర్‌లోని వీధుల్లో చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడం లేదు. దీంతో అపరిశుభ్రంగా ఉంటోంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. **– రాజేష్, తాండూరు**

సమాధానం: శాంతినగర్‌లోని వీధుల్లో పారిశుద్ధ్య కార్మికులు పూర్తి స్థాయిలో చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.

– భోగేశ్వర్లు, పురపాలక సంఘం కమిషనరు, తాండూరు

సమస్య: తాండూరు పురపాలక సంఘంలోని రాఘవేంద్రనగర్‌లో రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం.

– నారాయణ, తాండూరు

సమాధానం: రాఘవేంద్రనగర్‌లో రాత్రి వేళ వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం.

– శ్రీనివాస్, ఏఈ పురపాలక సంఘం, తాండూరు

శౌచాలయాల నిర్మాణంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత సిబ్బంది

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం తప్పనిసరిగా శౌచాలయాన్ని నిర్మించుకోవాలని ఉపాధి హామీ పథకం ద్వారా గురువారం మోమిన్‌పేటలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు శౌచాలయాల ప్రాముఖ్యతను పాటల రూపంలో వివరించారు. ప్రతి స్వచ్ఛభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్, కళాజాత బృందం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తాండూరు,న్యూస్‌టుడే: తాండూరు నియోజకవర్గంలో భాజపాను మరింత బలోపేతం చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు గురువారం తెలిపారు. తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాల్లో పార్టీ ప్రధాన కమిటీలు పూర్తి చేశామని, త్వరలోనే గ్రామాల్లోని బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువతీ యువకులు భాజపాలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేదీన పెద్దేముల్‌లో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పీఆర్టీయూ కాలసూచిక ఆవిష్కరణ

కోట్‌పల్లి, బంట్వారం, న్యూస్‌టుడే: కోట్‌పల్లి మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాలసూచికను ఆవిష్కరించారు. బార్వాది ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలన్నారు. పదోన్నతులు, బదిలీలు వేసవిలో చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వం, నర్సిములు, జనార్దన్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు

తాండూరు,న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నుంచి ఆదివారం వరకు రెండు రోజుల పాటు యువతీ యువకులకు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ అధ్యక్షులు నరహరిరెడ్డి, కార్యదర్శి నందీశ్వర్, బాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కో కన్వీనర్ శివకుమార్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనే యువతీ యువకులు శుక్రవారం సాయంత్రంలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు నగదు పురస్కారం అందజేస్తామని వారు తెలిపారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

బషీరాబాద్, న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలపై రైతులు మొగ్గు చూపించాలని హైదరాబాద్ సహకార బ్యాంకు అధికారిణి శిరీష పేర్కొన్నారు. ఇందుకోసం రూపే (కిసాన్ క్రెడిట్) కార్డులను అందజేస్తున్నామని వివరించారు. నవాంద్గీ సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతులకు నగదు రహితంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి సహకార సంఘానికి స్వైపింగ్ యంత్రాన్ని అందించామని, రూపే కార్డులతో లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఖాతాలోని డబ్బులను ఇతరుల ఖాతాల్లో జమ చేయడం, రూ.10 వేల వరకు సంఘంలోనే నగదును తీసుకోవచ్చన్నారు. స్వైపింగ్ యంత్రం పనితీరు, నగదు రహిత లావాదేవీలపై తెరపై చూపించారు. నవాంద్గీ సంఘంలో 4,770 మంది సభ్యులు ఉండగా, 1,551 ఖాతాలు ఆన్‌లైన్ చేశామని సంఘం సీఈఓ వెంకటయ్య తెలిపారు. సమావేశంలో హెచ్‌డీసీసీ సహాయ అధికారి అక్షిత్, సంఘం సభ్యులు వీరారెడ్డి, ఆయా గ్రామాల రైతులు, సిబ్బంది రాజశేఖర్, ఫరూక్, బందెప్ప, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న రైతులు



స్వైపింగ్ యంత్రం పనితీరును వివరిస్తున్న అధికారిణి శిరీష

కూరగాయల ధరలు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పట్టణంలోని చిల్లర విపణిలో గురువారం పలికిన కూరగాయల ధరలు కిలోకు రూ.లలో టమాటా రూ.10, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, వంకాయలు 20, బంగాళాదుంపలు 20, క్యారెట్ 60, బీరకాయలు 60, ఉల్లిగడ్డలు 40, దొండకాయలు 40, బీన్స్ 60, క్యాప్సికం 40, క్యాబేజీ 40, క్యాలీఫ్లవర్ 40, చిక్కుడు రూ.40.

తెరపై ఈనాడు

శాంత్‌మహల్	:	హలో
చంద్ర	:	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
లక్ష్మిమహల్	:	ఒక్క క్షణం
శ్రీనివాస	:	2 కంట్రీస్

– న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

కాలనీ కబుర్లు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పట్టణంలోని తులసీనగర్ కాలనీలో అంతర్గత రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి అంతర్గత రోడ్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

తాండూరు

8న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాక

తాండూరు, న్యూస్‌టుడే: ఈ నెల 8వ తేదీన గొల్ల, కురుమలకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు తెరాస నాయకులు గురువారం తెలిపారు. రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, మంత్రి మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా గొర్రెల పంపిణీ చేయనున్నట్లు వారు వెల్లడించారు.


హరిజన్‌వాడ పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం


గ్రంథాలయం ముందు భాగంలో ఇలా..


పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో..

మురుగు తొలగదు.. చెత్త తరలదు..!

న్యూస్‌టుడే, పెద్దేముల్: మండల కేంద్రం పెద్దేముల్‌లోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. నెలల తరబడి మురుగు కాల్వల్లో మురుగు తొలగడం లేదు. అంతర్గత రోడ్లపై చెత్త పేరుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లల్లో అవసరాలకు వినియోగించిన పదార్థాలను రోడ్లపై పారబోస్తున్నారు. దీనికి తోడు మురుగు కాల్వల్లో తొలగించిన చెత్తను అలాగే వదిలేస్తున్నారు.

★ ఎస్సీ కాలనీలో 72 మంది విద్యార్థులతో హరిజన్ ప్రాథమిక పాఠశాల కొనసాగుతోంది. పాఠశాలకు ప్రత్యేకంగా ప్రహరీ లేదు. పాఠశాల ముందు భాగంలోనే చుట్టు పక్కల వారు చెత్తాచెదారం తెచ్చి గుంతలో పోస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు చెత్తను సేకరించి ఒక చోట చేర్చి కాల్చివేస్తున్నారు. వారానికి ఒకసారి చేయాల్సి వస్తోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


10వ వార్డులో ..

★ స్థానిక గ్రంథాలయ భవనం పచ్చని మొక్కలతో ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. కానీ ప్రహరీ ముందు భాగంలో అపరిశుభ్రత నెలకొందని పాఠకులు వాపోతున్నారు. మట్టిని తొలగించి శుభ్రం చేసినా పరిస్థితిలో మార్పు లేదని, పన్ను వసూలు చేస్తున్న గ్రామ పంచాయతీ వారు మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

పెద్దేముల్‌లో కొరవడిన పారిశుద్ధ్యం

★ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సీ కాలనీకి వెళ్లే దారి మొత్తం చెత్త దిబ్బలతో దర్శనమిస్తోంది. మురుగు కాల్వలు శుభ్రం చేసిన సిబ్బంది అక్కడే వదిలేయడంతో మురుగు అలాగే పేరుకుపోయింది.

★ గ్రామంలోని 9,10,11వ వార్డుల్లో మురుగు కాల్వల్లో చెత్త తొలగడం లేదు. నెల రోజులుగా మురుగు తొలగించడం లేదని ఎస్సీకాలనీ వాసులు పేర్కొంటున్నారు. నీరు ముందుకు వెళ్లకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి


మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు పట్టణం,న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాండూరు పురపాలక సంఘం అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి ప్రాంతంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పాత తాండూరులో ఆయుర్వేద ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని, ప్రతి వార్డులో అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని పురపాలక అధికారులకు సూచించారు. పురపాలక కార్యాలయంలో తాత్కాలిక సిబ్బంది నియామకాలకు కౌన్సిల్ తీర్మానం తప్పకుండా ఉండాలన్నారు. త్వరలోనే పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరిస్తామని, ఇందుకు అందరు సహకరించాలని కోరారు. రోడ్ల విస్తరణ చేస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. మొత్తం 44 అంశాలపై కౌన్సిల్‌లో చర్చించారు. అనంతరం డిజిధన్ యాత్రను మంత్రి ప్రారంభించారు. సమావేశంలో ఆర్డీఓ వేణు మాధవరావు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7న ఉచిత వైద్య శిబిరం

పెద్దేముల్, న్యూస్‌టుడే: మండలంలోని కందనెల్లి గ్రామంలో ఈ నెల 7వ తేదీన ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే శిబిరానికి నగరంలోని వివిధ ఆస్పత్రుల్లో విధులు నిర్వహిస్తున్న 50 మంది వైద్యులు హాజరవుతారని వివరించారు. మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర వైద్య, మౌలిక వసతుల ఛైర్మన్ పర్యాద కృష్ణమూర్తి శిబిరాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జిల్లా స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

మద్దూరు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల పోటీల్లో మద్దూరు బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, పరుగుపందెం, షాట్‌పుట్ పోటీల్లో జిల్లాస్థాయిలో విద్యార్థినులు గెలుపొందారు. కబడ్డీలో నర్మద టీం సభ్యులు మొదటి స్థానం, పరుగుపందెంలో లక్ష్మి మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండవ స్థానంలో శివలీల, మూడవ స్థానంలో కవితబాయిలు నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల సిబ్బంది సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వసతిగృహం వార్డెన్ రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, సవిత, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.


గెలుపొందిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

సంగమేశ్వరాలయంలో శివభక్తుల మాలధారణ


ఆలయంలో సంగమేశ్వరుడు


మాలధారణ చేస్తున్న హల్‌కట్టి పీఠాధిపతి శివాచార్యులు

బషీరాబాద్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతో ఒత్తిడి తగ్గుతుందని కర్ణాటక రాష్ట్రం, హల్‌కట్టి పీఠాధిపతి మునీంద్ర శివాచార్యులు అన్నారు. బషీరాబాద్ మండలం నవాంద్గీలోని సంగమేశ్వరాలయంలో గురువారం ఆయన శివభక్తులకు మాలధారణ చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజ చేయాలని భక్తులకు సూచించారు. భగవంతుడి నామాన్ని స్మరించడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందవచ్చన్నారు. నవాంద్గీ, బషీరాబాద్, ఎక్మాయి తదితర గ్రామాలకు చెందిన భక్తులు శివ మాల ధరించారు. ఆలయంలో సర్పంచి జయమ్మ, ఆమె భర్త ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరులోని భావిగీ భద్రేశ్వర స్వామి ఆలయంలో గురువారం మహాంతయ్య స్వామి ఆధ్వర్యంలో మండల శివ దీక్ష మాలధారణ ప్రారంభమైంది. మాలధారణకు శివ భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శివ భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మొదటి రోజునే 500మంది వరకు శివ భక్తులు దీక్షలు చేపట్టారు. దీక్షలు చేపట్టిన భక్తులు శివరాత్రికి శ్రీశైలం శ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకుని దీక్షలు విరమించనున్నారు. అనంతరం శివ భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు.


అన్నదానంలో పాల్గొన్న శివదీక్ష చేపట్టిన భక్తులు

విద్యార్థులకు వివేకానందుడు మార్గదర్శకుడు


ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

మర్పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని, సమాజానికి మార్గదర్శకులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మర్పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ, రంగోళి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. ఆటలు విద్యార్థులను ఉత్తేజపరుస్తాయని పేర్కొన్నారు. పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ... వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఏబీవీపీ నాయకులు అనిల్, మధుకర్, శ్రీశైలం, గిరీష్, సిద్ధు, రమేష్, శేఖర్, రవీందర్, గురునాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములను రక్షించాలని వినతి

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని రేనివట్ల శ్రీకృష్ణ ఆలయం భూములను పరిరక్షించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు రెవెన్యూ కార్యదర్శి పరమాత్మకు వినతిపత్రం అందజేశారు. ఆలయానికి సర్వే నంబర్లు 171, 172, 202, 414, 416లో 38-03 ఎకరాల పొలం ఉందని, ప్రస్తుతం దానిపై కొందరు వ్యక్తులు అక్రమంగా వారి పేర్లపై దస్త్రాలు తయారు చేసుకున్నారని తెలిపారు. భూములను వెలికి తీసి తిరిగి ఆలయానికి అప్పగించాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమ్మరి శంకర్, విజయకుమార్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, నర్సింహులు, ఎంపీటీసీ ఆశప్ప పాల్గొన్నారు.

వికారాబాద్

గ్యాస్ సమాచారం

ధారూర్, న్యూస్‌టుడే: నేడు మండల పరిధిలోని అవుసుపల్లి, కుక్కింద, కొండాపూర్ కలాన్, ధర్మాపూర్, నర్సాపూర్, గడ్డమీది గంగారం, గ్రామాలలో గ్యాస్ సరఫరా ఉంటుందని ధారూర్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

హలో ఈనాడు



వికారాబాద్	80085 73278
వికారాబాద్ పట్టణం	80085 73279
మోమిన్‌పేట	80085 73280
మర్పల్లి	80086 11366
ధారూర్	70329 75431
బంట్వారం	97017 04474

నిధులున్నా నీరసమే..!



రోడ్డుపైనే చేపల విక్రయాలు

న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్: పట్టణంలో చేపల విక్రయాలు చేపట్టే వారి కోసం ప్రత్యేకంగా దుకాణాలను ఏర్పాటు చేసేందుకు 14వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం

పట్టించుకోని అధికారులు

టున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా చేపల మార్కెట్ నిర్మాణం కోసం నిధులున్నా అమలులో జాప్యం అవుతోందన్నారు. దశాబ్దాలుగా చేపలు విక్రయించేందుకు సరైన స్థలం లేకపోవడంతో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వాపోయారు.

రోడ్డుపైనే విక్రయాలు...

చేపల విక్రయానికి ప్రత్యేకంగా స్థలం కేటాయించకపోవడంతో రోడ్లపైనే విక్రయాలు చేపట్టాల్సి వస్తుంది. చేపల వృత్తిపైనే సుమారు 20 కుటుంబాల వరకు పట్టణంలో ఆధారపడి ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సరైన స్థలంలో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.

త్వరలోనే నిర్మిస్తాం...

– సత్యనారాయణరెడ్డి, కమిషనర్, పురపాలక సంఘం

మాంసం, చేపల మార్కెట్ కోసం నిధులు మంజూరయ్యాయి. పట్టణంలో ప్రజలకు అనువుగా ఉండే స్థలాన్ని త్వరలోనే పరిశీలించనున్నాం. ప్రత్యేకంగా చేపల విక్రయాల కోసం దుకాణాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తాం.

తొలగిస్తున్న మట్టి



మట్టి తొలగిస్తున్న కూలీలు

వికారాబాద్ మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: ఆలంపల్లి రోడ్డు మార్గంలో పేరుకుపోయిన మట్టితో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని 'ఈనాడు'లో 'తొలగని మట్టి.. తప్పని ఇక్కట్లు' అనే శీర్షికతో గత నెల 30వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గురువారం ఆలంపల్లి రోడ్డు విభాగిని పక్కలో ఉన్న మట్టిని తొలగించారు. దీంతో రోడ్డుపై ప్రయాణం సుగమమైందని ప్రయాణికులు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలన

వికారాబాద్ మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాలను స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పరిశీలించింది. బృందం సభ్యులు రవీందర్, మాణిక్యం గురువారం పలు వార్డుల్లో పర్యటించారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను ఎలా సేకరిస్తున్నారు, పట్టణంలో పార్కుల పరిస్థితి ఎలా ఉంది, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం తదితర అంశాలపై ప్రజల అభిప్రాయం తెలుసుకున్నారు.

పల్లె వినతులు

బాచారం (ధారూర్): మండల పరిధిలోని బాచారంలో అంతర్గత మురుగు కాలువలు నిర్మించకపోవడంతో మురుగు రోడ్లపై ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. రోడ్లపై నీరు నిలిచి నడవలేని పరిస్థితి నెలకొంది. దోమల బెడద ఎక్కువై రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో అంతర్గత మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఎబ్బనూర్ (ధారూర్): మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామ శివారులో విద్యుత్తు తీగలు చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. దీంతో పొలాల్లోకి వెళ్లాలంటే భయపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు వివేకానందుడు మార్గదర్శకుడు

మర్పల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని, సమాజానికి మార్గదర్శకులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మర్పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడ్డీ, రంగోళి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. ఆటలు విద్యార్థులను ఉత్తేజపరుస్తాయని పేర్కొన్నారు. పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మహేష్ మాట్లాడుతూ... వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఏబీవీపీ నాయకులు అనిల్, మధుకర్, శ్రీశైలం, గిరీష్, సిద్ధు, రమేష్, శేఖర్, రవీందర్, గురునాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఎంపీపీ నిఖితారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టీయూటీఎఫ్ కాలసూచికను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎస్ విధానంతో ఉపాధ్యాయుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గౌరవమైనదని వివరించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, ఎస్టీఓ గణేష్, ఎంఈఓ శంకర్, టీయూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవ్యనాయక్, దేవయ్య, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య, రమేష్, బంట్వారం మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్, దశమణి, ప్రభాకర్, మేఘమాల, అశోక్, మల్లేష్, వెంకటయ్య, సుజాత, పాండు, రమేష్, వెంకటేశం, వెంకటచారి, శంకర్, శ్రీనివాస్, ప్రభయ్య, మొగులయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ

కోట్‌పల్లి, బంట్వారం, న్యూస్‌టుడే: కోట్‌పల్లి మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో గురువారం కాలసూచికను ఆవిష్కరించారు. బార్వాది ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానం అమలు చేయాలన్నారు. పదోన్నతులు, బదిలీలు వేసవిలో చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విశ్వం, నర్సిములు, జనార్దన్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధారూర్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సర్వీస్ నిబంధనలపై స్టే తొలగించి ఉద్యోగాలు ఇవ్వాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. గురువారం ధారూర్‌లోని మండల పరిషత్తు కార్యాలయంలో మండల అధ్యక్షురాలు ఉమాపార్వతి, మండల విద్యాధికారి బాబుసింగ్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ కాలసూచిక, గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు బోధన రుసుం చెల్లింపునకు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు చేయాలని కోరారు. 2016 వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఉపాధ్యాయులకు రిజర్వ్ సెలవులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.బాలయ్య, వెంకటయ్య, జిల్లా బాధ్యులు ఎన్.ధన్‌రాజ్, ఎస్.కృష్ణమూర్తి, ఎం.శ్రీనివాస్, మల్లికార్జున్, సుదర్శన్, అర్చన పాల్గొన్నారు.

ధారూర్, న్యూస్‌టుడే: ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈఎస్ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ధారూర్‌లో గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాత పింఛన్ విధానం సాధనలో భాగంగా ఆదివారం గజ్వేల్‌లో తలపెట్టిన ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ ఉద్యమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబుసింగ్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. సతీష్‌కుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, మర్పల్లి, నవాబుపేట

సమస్య: గ్రామంలో మురుగు కాల్వలు లేకపోవడంతో మురుగంతా రోడ్లపై పారుతోంది. వెంటనే పక్కా మురుగు కాల్వలు నిర్మించాలి.

– సంగమేష్, మొగిలిగుండ్ల

సమాధానం: పంచాయతీలో నిధులు లేకపోవడంతో మురుగు కాల్వలు నిర్మించలేదు. నిధులు రాగానే కాల్వల నిర్మాణానికి కృషి చేస్తాం.

– వీరేశం, సర్పంచి, మొగిలిగుండ్ల

సమస్య: గ్రామంలో సీసీ రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– రమేష్, రాంపూర్

సమాధానం: సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే కాల్వల నిర్మాణం చేపడతాం.

– కల్పన, సర్పంచి, ఘనపూర్

సమస్య: గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు, సిమెంట్ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. రహదారి నిర్మించేలా చర్యలు తీసుకోండి.

– పరమేష్, ఎల్లకొండ

సమాధానం: గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు, సీసీరోడ్ల నిర్మాణం కోసం సర్వే నిర్వహించి ప్రతిపాదనలు పంపుతాం.

– పద్మమల్లేశం, సర్పంచి ఎల్లకొండ

సమస్య: గ్రామంలో ప్రధాన రహదారి పక్కన మురుగు కాలువలు లేవు. దీంతో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. చర్యలు తీసుకోవాలి.

– కిషన్‌రెడ్డి, గంగ్యాడ

సమాధానం: మురుగు కాలువల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం.

–మల్లేశం, ఏఈ, పీఆర్, నవాబుపేట

సమస్య: మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనం అసంపూర్తిగా ఉంది. త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురండి.

–వెంకటేశం, నవాబుపేట

సమాధానం: అసంపూర్తిగా ఉన్న గ్రంథాలయ భవన నిర్మాణం కోసం గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిని కలిశాం. నిధులు మంజూరు చేశారు. త్వరలో పనులు ప్రారంభించవచ్చు.

– జంగయ్య, సర్పంచి, నవాబుపేట

సమస్య: గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, మురుగు కాలువలు లేక ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకోండి.

– శ్రీనివాస్, గంగ్యాడ

సమాధానం: గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు, మురుగు కాలువల పనులు త్వరలోనే ప్రారంభిస్తాం.

– తిరుపతిరెడ్డి, సర్పంచి, పూలపల్లి

సమస్య: పొలాలకు వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బంది పడుతున్నాం. చర్యలు తీసుకోండి.

– చంద్రయ్య, ఎల్లకొండ

సమాధానం: పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి పరిశీలిస్తాం.

– లక్ష్మయ్య, ఏఈ పీఆర్, నవాబుపేట

నవాబుపేట ఎస్సైగా నగేష్

నవాబుపేట: వాబుపేట ఎస్సైగా వై.నగేష్ గురువారం విధుల్లో చేరారు. ఇప్పటి వరకు నవాబుపేట ఎస్సైగా విధులు నిర్వహించిన రవికుమార్ ఇటీవల బదిలీల్లో కొడంగల్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో నవాబుపేట ఎస్సైగా నగేష్‌ను నియమించారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం నగేష్ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీసు సేవలు చేరువ చేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.



వికారాబాద్

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవాబుపేట, న్యూస్‌టుడే: రేపు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీఓ సత్తయ్య తెలిపారు. మండల కేంద్రంలోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని, ఆయా శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు.

బడి భద్రత.. గాలిలో దీపం

ప్రహరీల నిర్మాణంపై దృష్టి సారించని యంత్రాంగం ✉ ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, వికారాబాద్ గ్రామీణ

ప్రతి పాఠశాలకు విధిగా ప్రహరీ నిర్మించాలని విద్యా హక్కు చట్టం స్పష్టం చేస్తోంది. ఆచరణలోకి వచ్చే సరికి విద్యాశాఖ యంత్రాంగం ఈ విషయాన్ని విస్మరిస్తోంది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామనే హామీలు నీటి మూటలుగానే మిగులుతున్నాయి. దీంతో చాలా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. వికారాబాద్ పట్టణ పరిధిలోని శివారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో రక్షణ కరవైంది. విద్యార్థులు ఆడుకోవాల్సిన క్రీడా స్థలంలో మూగజీవాలు, వరాహాలు తిరుగుతూ పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. దీంతో దుర్వాసనతో విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించలేకపోతున్నారు. ప్రహరీ లేక పాఠశాల ఆవరణలో నాటిన హరిత హారం మొక్కలను మూగజీవాలు తినేస్తున్నాయి. తరగతులు ముగిసిన తర్వాత మందుబాబులు ఇక్కడికి చేరుకుంటున్నారు. పాఠశాల పక్కనే పురాతన బావి ఉంది. విద్యార్థులు నిత్యం అక్కడి నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఈ బావిలో చిన్నారులు పడిన ఘటనలు ఉన్నాయి. అంతేకాకుండా మండల పరిధిలోని కొన్ని పాఠశాలలు రహదారులకు సమీపంలో ఉన్నాయి. ప్రహరీ లేక విద్యార్థులు రణగొణధ్వనులతో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రహరీలు నిర్మించినా గేట్లను ఏర్పాటు చేయకపోవడంతో ఎలాంటి ప్రయోజనం లేకపోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.


ప్రహరీ లేని శివారెడ్డిపేట ఉన్నత పాఠశాల


పాఠశాల పక్కన ప్రమాదకరంగా పాత బావి

శౌచాలయాల నిర్మాణంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కళాజాత సిబ్బంది

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం తప్పనిసరిగా శౌచాలయాన్ని నిర్మించుకోవాలని ఉపాధి హామీ పథకం ద్వారా గురువారం మోమిన్‌పేటలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు శౌచాలయాల ప్రాముఖ్యతను పాటల రూపంలో వివరించారు. ప్రతి స్వచ్ఛభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్, కళాజాత బృందం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన



స్వైపింగ్ యంత్రం పనితీరును వివరిస్తున్న అధికారిణి శిరీష

బషీరాబాద్, న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలపై రైతులు మొగ్గు చూపించాలని హైదరాబాద్ సహకార బ్యాంకు అధికారిణి శిరీష పేర్కొన్నారు. ఇందుకోసం రూపే (కిసాన్ క్రెడిట్) కార్డులను అందజేస్తున్నామని వివరించారు. నవాంద్గీ సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతులకు నగదు రహితంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి సహకార సంఘానికి స్వైపింగ్ యంత్రాన్ని అందించామని, రూపే కార్డులతో లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించారు. ఖాతాలోని డబ్బులను ఇతరుల ఖాతాల్లో జమ చేయడం, రూ.10వేల వరకు సంఘంలోనే నగదును తీసుకోవచ్చన్నారు. స్వైపింగ్ యంత్రం పనితీరు, నగదు రహిత లావాదేవీలపై తెరపై చూపించారు. నవాంద్గీ సంఘంలో 4,770 మంది సభ్యులు ఉండగా, 1,551 ఖాతాలు ఆన్‌లైన్ చేశామని సంఘం సీఈఓ వెంకటయ్య తెలిపారు. సమావేశంలో హెచ్‌డీసీసీ సహాయ అధికారి అక్షిత్, సంఘం సభ్యులు వీరారెడ్డి, ఆయా గ్రామాల రైతులు, సిబ్బంది రాజశేఖర్, వరుణ్, బండెప్ప, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తాండూరు,న్యూస్‌టుడే: తాండూరు నియోజకవర్గంలో భాజపాను మరింత బలోపేతం చేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు గురువారం తెలిపారు. తాండూరు, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాల్లో పార్టీ ప్రధాన కమిటీలు పూర్తి చేశామని, త్వరలోనే గ్రామాల్లోని బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువతీ యువకులు భాజపాలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7న తేదీన పెద్దేముల్‌లో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కంచె కట్టు.. పంట దక్కు..!!


రాంపూర్‌లో వేరుశనగ పంటకు పాత చీరలు


మోమిన్‌కాలన్‌లో శనగ పొలానికి చేపల వల

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను అడవి జంతువులు తినేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమకు తోచిన ఆలోచనలు క్షేత్రంలో అమలు చేస్తున్నారు. కొందరు పొలం చుట్టూ పాత చీరలను కంచెలుగా ఉపయోగిస్తున్నారు. మరికొందరు రాత్రి సమయంలో పొలాల వద్ద మంటలు వేస్తున్నారు. ఇంకొందరు చేపల వలలను పొలాల చుట్టూ కడుతున్నారు. చెట్లకు సీసాలు, వాటికి అందుబాటులో ఇనుప కడ్డీలను శబ్దం వచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు.

– ధారూర్, న్యూస్‌టుడే.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని శివారెడ్డిపేట కాలనీకి చెందిన రవిశంకర్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం గురువారం ఎమ్మెల్యే సంజీవరావు రూ.16 వేల చెక్కును రవిశంకర్ భార్యకు అందజేశారు. కార్యక్రమంలో తెరాస నాయకులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు

తాండూరు,న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నుంచి ఆదివారం వరకు రెండు రోజుల పాటు యువతీ యువకులకు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ అధ్యక్షులు నరహరిరెడ్డి, కార్యదర్శి నందీశ్వర్, బాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కో కన్వీనర్ శివకుమార్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనే యువతీ యువకులు శుక్రవారం సాయంత్రంలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతలకు నగదు పురస్కారం అందజేస్తామని వారు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల శ్రేయస్సుకు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి హబీబ్ పేర్కొన్నారు. నెల కిందట నగరంలోని పుష్పగిరి కంటి ఆసుపత్రి, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించి 120 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. అందులో 45 మంది విద్యార్థులకు గురువారం అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలి: కాంగ్రెస్


ఇబ్రాచిట్టంపల్లిలో ఎన్నికైన కార్యవర్గం

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని జిల్లా సర్పంచుల సంఘం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఇబ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామాలలో పార్టీ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గోవిందాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఖాజామియా, రైతు కమిటీ అధ్యక్షుడిగా రాములు, ఇబ్రాచిట్టంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చందర్‌నాయక్, ఎస్టీ విభాగం అధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వెంకట్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఖలీద్, సర్పంచి పోచయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట ఇన్‌ఛార్జి ఎంపీడీఓగా సత్తయ్య

నవాబుపేట, న్యూస్‌టుడే: నవాబుపేట ఎంపీడీఓ ప్రమీల ఈనెల 20 వరకు సెలవుపై వెళ్లడంతో వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్యకు నవాబుపేట ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రమీల తిరిగి విధుల్లో చేరేంత వరకు సత్తయ్య కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.